ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★★

Regd. A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

రైతుల పాలిటి వరప్రసాదము!
వర్టింగన్ సింప్సన్ మోనో బ్లాక్ పంపు సెటులు

పూర్తి వివరములకు
బెస్ట్ అండ్ కంపెనీ (ప్రయివేట్) లిమిటెడ్
183/184 రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.
ఫోన్: 74848

సంపుటి: 1 సంచిక: 303 :: సికిందరాబాద్, 6-8-1961 ఆదివారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

అధికారభాషగా తెలుగు: వావిలాల బిల్లుకు విధానసభ తిరస్కృతి

గ్రామాన్ని మరోచోటికి మార్చేయత్నం

మహబూబ్‌నగర్, ఆగస్టు 5

కృష్ణానదికి వరదలు వచ్చి పర్వతాల్లా జలమయమై పడి పడి నష్టానికోసరం అవుతున్న కొల్లాపురం తాలూకాలో పోమశిల గ్రామాన్ని మరోచోటికి మార్చటానికి జిల్లా అధికారులు చర్యలు గైకొంటున్నారు.

ఆ గ్రామంలో మొత్తం 190 ఇళ్ళు ఉన్నాయి వీటిలో 90 మాదిజములవి. గ్రామ జనాభా 684.

నేషనల్ కాన్ఫరెన్సు ఎన్నికల సన్నాహాలు

వాలగవమంతు సభ్యుల పోటీచేయరట

శ్రీనగర్, ఆగస్టు 5

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్సుకు చెందిన శాసన సభ్యులలో మూడికి 25 మంది వచ్చే ఎన్నికలలో పోటీ చేయరు.

పార్టీ కార్యవరం గతవారం ఆరంభంలో సమావేశమైనప్పుడు మాత్రి ప్రాయలగా ఇటువంటి నిర్ణయాన్ని గైకొన్నది.

పార్టీ ఎన్నికల వ్యవహారాల అభ్యర్థులను నిర్ణయించే పద్ధతిపైన కూడా ఆ సమావేశంలో తర్చ జరిగినది

ప్రభుత్వ మే చర్యలు గైకొంటున్నదని ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా ప్రవేశపెటి చడానికి ఉద్దేశించిన అనధికార బిలును విధానసభ నేడు 72 ఓటు వ్యతిరేకంగాను, 21 ఓటు అనుకూలంగాను రాగా త్రోసివేసినది.

ఈ అనధికారబిల్లును స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించారు

ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య రాష్ట్రంలో తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టడానికి అవసరమైన ప్రాథమిక చర్యలన్నిటినీ ప్రభుత్వం గైకొంటున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అధికారభాషగా ఉండాలన్న విషయంలో రెండుఅభిప్రాయాలు ఉండటానికి అస్కారంలేదని అయన అన్నారు అయితే ఈ మార్పును తీసుకురావటంలో అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉన్నది గనుక ఒకే రోజులో జరగాలంటే ఇది సాధ్యం కాదని అయన అన్నారు.

తెలుగు అధికారభాషగా ఉండాలన్న సూత్రాన్ని ప్రభుత్వం అంగీకరించినదని, అధికార భాషగా తెలుగును ప్రవేశపెటడానికి మార్గాన్ని సుగమంచేసే చర్యలన్నీ గైకొనబడుతున్నాయని అయన అన్నారు. ప్రయోగాత్మకంగా తాలూకా స్థాయిలో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇప్పుడు తెలుగు ప్రవేశపెట్టటం జరిగినది క్రమంగా పరిస్థితులు అనుకూలంగా మారినప్పుడు దీనిని జిలా స్థాయికి విస్తరించటం జరుగుతుందని అయన అన్నారు.

ఆరంభంలో మరో స్వతంత్ర సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు కూడా ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి నివ్వటాన్ని వ్యతిరేకించారు. అయితే అప్పుడు అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటి స్పీకర్ శ్రీమతి పద్మాలక్ష్మి బిలును ప్రవేశపెటడానికి అనుమతినిచ్చారు.

బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడటంతో ఆంధ్రుల చిరకాల వాంఛ ఈడేరినదని అన్నారు. ప్రస్తుత రాష్ట్రం ఏర్పడకముందే 1955 సెప్టెంబర్ 29 వ తేదీనాడు అప్పటి ఆంధ్ర విధాన సభ ఒక తీర్మానాన్ని ఆమోదించి వీలైనంత త్వరలో ప్రభుత్వ కార్యకలాపాలన్నీ తెలుగులోనే నిర్వహించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినది. భాషా ప్రాతిపదికపైన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినది మన ప్రభుత్వం తెలుగును రాష్ట్ర అధికారభాషగా ప్రకటించి దానిని ప్రవేశ పెటడానికి సంబంధించిన వివరాలను రూపొందించడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినది

10 రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలను అధికారభాషలు చేస్తూ చట్టాలు చేయబడ్డాయి బీహార్‌లో హిందీ మధ్య ప్రదేశ్‌లో హిందీ. మరారీ పూర్వపు మధ్యభారత్‌లో హిందీ ఒరిస్సాలో ఒరియా ఉత్తర ప్రదేశ్‌లో హిందీని అధికారభాషలుగా చేస్తూ చట్టాలు ఆమోదించారు హిమాచల్ ప్రదేశ్ రాజస్థాన్‌లలో హిందీని అధికారభాష చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం మరారీని అధికారభాషగా గుజరాత ప్రభుత్వం గుజరాతీని అధికారభాషగా, అస్సామీ అధికారభాషాచటం ఆ రాష్ట్రంలో బెంగాలీకి కొంత రక్షణ నిస్తూ అస్సామీస్‌ను అధికారభాషగా చేసినవి మద్రాసులో తమిళంను అధికారభాషగా చేస్తూ 1956 లో చట్టం ఆమోదించబడింది కేరళ ప్రభుత్వం మళయాళాన్ని అధికార భాషగా చేయటానికి ఒక కమిటీని నియమించినది

కేంద్ర ప్రభుత్వం అధికార భాష విషయంలో కొంత విముఖం ఏర్పడి ఉన్నప్పటికి రాష్ట్రాలలో మాత్రం ప్రాంతీయభాషలేగా అధికార భాషలుగా ఉండాలనే విషయం ఏకగ్రీవంగా అంగీకరించ బడినది, అని శ్రీ గోపాల కృష్ణయ్య అన్నారు

తెలుగును అధికారభాష చేయాలనటంలో సంకుచితత్వం కాని. భాషోన్మాదంకాని ఏమీ లేదని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు తెలుగు తమ మాతృభాషేనని. తెలుగును తాను వ్యతిరేకించటం లేదని దేశ ఐక్యతా పరిరక్షణ దృష్ట్యా హిందీని కూడా అధికార భాషగా ప్రకటించవలసిన అవశ్యకత ఉన్నందున ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నానని అన్నారు.

తర్వాత ఓటు తీసుకొనబడి బిల్లు వీగిపోయినట్టుగా ప్రకటించబడినది.

(మిగతా 6వ పేజీలో)

అణుశక్తి సాధనతో మానవ సౌహార్ద విచ్ఛిత్తికి అంకురార్పణ

రంగరాయ వైద్యకళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తూ డాక్టర్ రాధాకృష్ణ హెచ్చరిక

కాకినాడ, ఆగస్టు 5

"అణు విచ్ఛేద శక్తిని ఏనాడు శాస్త్రజ్ఞుడు సాధించాడో అనాడే మానవజాతి సౌహార్ద విచ్ఛిత్తికి అంకురార్పణ జరిగింది. ప్రపంచ దేశాల ఆశలూ, ఆశయాలూ మానవత్వ సాధనపై కేంద్రీకృతం కావాలి "అధ్యాత్మిక దారిద్ర్యం ప్రపంచమంతటా తాండవిస్తున్న ఈ సమయంలో ప్రాచ్య వైద్య విద్యా విధానాన్ని పునరుద్ధరించడం అవశ్యం" అని భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ ఇక్కడ రంగరాయ స్మారక కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

రోగాన్ని నిర్మూలించడంలోకంటె వ్యక్తిని ఆరోగ్యస్థితిలో ఉంచడమే భారతీయ వైద్యంలోని విశిష్టత బుద్ధుడు నిర్వాణానికి స్వీకరించిన దశాచతుష్టయం అయుర్వేదంలోనిదే అయ నభౌతికరుగ్మతను అంగీకరించలేదు సర్వ వ్యాధులనూ మానసికమైనవిగానే భావించాడు.

ఈ నాడు ఏర్పడిన అనర్థాలన్నిటికి అధ్యాత్మిక దృష్టి లోపంతో నాటు జీవితానికి ఒక లక్ష్యం ఉండని భావించకపోవడమే హేతువు.

భౌతికంగా, మానసికంగా మానవుడు ఆరోగ్యవంతుడు కావడ్డు కాని నిరంతరం లోపల మరణ జరుగుతూనే ఉంటుంది దీనికి ఆత్మకూ ఉండే సంబంధం అతన్ని వేధిస్తూనే ఉన్నది.

ఆత్మ తృప్తికి ఏనో వికాసానికి దేహం ఆరోగ్యంగా ఉండటలసిందే అది సాధనం మాత్రమే. అందుకోసమే మహర్షులు సమాధి దశకు దేహరోగాన్ని అని హార్యంగా భావించారు ఈ అంశాన్ని విస్మరించినందు వల్లనే మానవుడు కీటక దశకు దిగజారుతున్నాడు" అని రాధాకృష్ణ హెచ్చరించారు.

మానవుని అధిక్యత

ప్రాణికోటిలో మానవుడు సర్వోత్కృష్టుడు కనకనే చరిత్రగతిని తీర్చిదిదగలుగుతున్నాడు

అయితే నానాటికి మానవుని నైతిక స్థాయి దిగజారి పోతున్నది ప్రపంచంలో ఇంత ప్రజాశక్తి ఉన్నదే ఇందరు మేధావులు నాయకత్వం సాగిస్తున్నారే అయినా జనతకు సమానావకాశాలు ఎందుచేత లభించడం లేదు-అనే ప్రశ్న ఉదయించడం సహజం దీనికి ఒక్కటే సమాధానం

ఈ శక్తిని మనం సద్వినియోగం చేసుకోలేక పోతున్నాము

కొన్ని దేశాలప్రజలలో ప్రబలే మొండి పట్టుదలలూ, దురాశలూ ప్రపంచాన్ని నాశనదిశగా నడుపున్నాయి దీని పర్యవసానంగా భూతలంమీద మానవజాతి అంతు లేకుండా పోయినా ఆశ్చర్యపడ నవసరంలేదు

"చికిత్సా నైపుణ్యమూ, శస్త్ర చికిత్సా ప్రాముఖ్యమూ కంటె ఆధ్యాత్మిక ప్రబోధం అవశ్యం

మానవునికొరకే జంతువులకు హితం చికిత్సాశాలలు నడపడం మన దేశంలో అశోకునినాడేఉన్నది" అన్నారు రాధాకృష్ణ

అంతకు పూర్వం ఉపరాష్ట్రపతికి కల్నల్ డి యస్. రాజు స్వాగతం చెప్పారు. వైద్యకళాశాలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయం చేసే కార్యక్రమాన్ని పరి

భారీవర్షాలవల్ల ఇండియా టిబెట్ రోడుకు గండి

సిమ్లా ఆగస్టు 5

అధిక వర్షాల కారణంగా ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో ఇండియా టిబెట్టు రోడ్డుకు పెద గండి పడి అంచుకూలి 50 అడుగుల మేర నరకండ రామ్‌పూర్‌ల మధ్య రోడ్డుకు తీవ్రనష్టం సంభవించినదనీ, తెలుస్తున్నది.

గండి పూడ్చి రోడ్డు మరమ్మతు చేయటానికి ఒక వారం రోజులు పడుతుందని పబ్లిక్ వర్క్స్ అధికారి అన్నారు

బ్రహ్మపుత్రకు వరదలు

షిల్లాంగ్ ఆగస్టు 5

బ్రహ్మపుత్రానది గోపాలపారావద ప్రమాదసంకేతాన్ని అధిగమించి ప్రవహిస్తున్నట్టు ఇక్కడికి సమాచారం అందినది.

నిన్న నదిలో నీటిమటం 112 5 అడుగులకు పెరిగింది అంటే ప్రమాద సంకేతంపైన 2 5 అడుగులన్నమాట.

దిబ్రూగడ్ తేజ్‌పూర్ గౌహతివద్ద కూడా నది నీటిమటం పెరిగినది కానీ ప్రమాద సంకేతానికి తక్కువే ఉన్నది.

చెస్టర్ బౌల్స్ ఢిల్లీరాక

భారత రాజధానిలో ఐదురోజుల మకాం

న్యూఢిల్లీ ఆగస్టు 5

అమెరికా విదేశాంగశాఖలో ఉపకార్యదర్శి చెస్టర్ బౌల్స్ రంగూన్‌నుంచి నేడిక్కడికి వచ్చారు. భారత రాజధానిలో ఆయన ఐదు రోజులు ఉంటారు

సోమవారంనాడు ఇక్కడ జరుగనున్న ఆగ్నేయాసియా ప్రాంతపు అమెరికన్ రాయబారుల సమావేశానికి ఆయన అధ్యక్షతవహిస్తారు ఆ సమావేశంలో భారత పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ సింహళం నేపాల్ బర్మా థాయిలాండ్ మలయాదేశాలలోని భారత రాయబారులు పాల్గొంటారు

తమ ప్రపంచ పర్యటన పందర్భంగా చెస్టర్‌బౌల్స్ ఏర్పాటుచేస్తున్న అమెరికా రాయబారుల మూడు సమావేశాలలో ఇది మొదటిది.

నేడు విమానాశ్రయంలో చెస్టర్ బౌల్స్‌ను ప్రొటోకాల్ అధికారి శ్రీ ఎస్. కె బెనర్జీ, అమెరికా రాయబార కార్యాలయాధికారులు స్వాగతం చెప్పారు

రేపు బౌల్స్ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడతారు

మంగళవారం నాడు అయన ప్రధాని నెహ్రూను కలుసుకొంటారు. ఇక్కడున్న ఐదురోజులలో అయన ఇతర సీనియర్ మంత్రులనుకూడా కలవవచ్చునని తెలుస్తున్నది.

రష్యా సాగుపద్ధతులు మనదేశానికి తగవు

విధానపరిషత్తుకు వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నివేదిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

రష్యాలో, మనదేశంలో ఉన్న పరిస్థితులు వేరుగనుక అదేశంలో ఉపయోగంలోఉన్న వ్యవసాయ విధానాలు, పద్ధతులన్నిటిని ఇక్కడ అవలంబించటం చాలా కష్టమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు విధానపరిషత్తులో ప్రకటించారు.

తమ రష్యా పర్యటనగురించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తున్న మంత్రి తమ రష్యా పర్యటనపై ప్రత్యేకించి ఆదేశంలో వ్యవసాయాభివృద్ధిపై తమ అభిప్రాయాలను తెలుపుతున్న ఒక కుప్పపైన నివేదికను సభకు సమర్పించారు

వాతావరణ పరిస్థితులు, భౌగోళిక పరిస్థితులు భూమితిరు, సాంఘికార్థిక పరిస్థితులలో భారతదేశానికి రష్యాకు చాలా తేడా ఉన్నది.అందువల అక్కడ అమలులో ఉన్న వ్యవసాయ విధానాలను పద్ధతులన్నిటిని మనం ఇక్కడఅవలంబించజాలము. మన పరిస్థితులకు అనుగుణ్యంగా వాటిని అవలంబించవచ్చు అదైనా ఒక్క రోజులో సాధ్యం కాని పని అని అయన అన్నారు.

అయితే మేలిరకం ధాన్యాన్ని ఉత్పత్తి చేయటానికి గాను ఆ దేశంలో జరిగిన పరిశోధనల ఫలితాలను మనం తప్పకుండా అవలంబించవచ్చునని అయన అన్నారు.

రష్యాలో పరిశోధనకు ఇస్తున్న ప్రాముఖ్యం తమకు బాగా నచ్చినదని మంత్రి అన్నారు ఎంతో ఉత్సాహంతోను. ఎంతో ఉన్నత ప్రమాణంలోను సమగ్రమైన వ్యవసాయ పరిశోధనా కార్యక్రమం కొనసాగుతున్నది ఈ పరిశోధనకు విస్తరణ కార్యక్రమాలకు మధ్యశాస్త్రీయమైన సమన్వయం సాధించబడుతున్నది ప్రతి సమితి వ్యవసాయ క్షేత్రానికి వ్యవసాయ శాస్త్ర నిపుణులు ఇతర నిపుణులు ఉన్నారు. వారు తమ కృషిని ఇతర సంస్థల కృషితో సమన్వయపరుస్తున్నారు పరిశోధనలలో ఇతర విషయాలతో ఘనసారాభివృద్ధి ఉత్తమ సాగుబడి పద్ధతులను కూడా పరిశీలిస్తున్నారు.

ఇక ప్రభుత్వ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు చెందిన పొలాలలో భారీ యెత్తున యంత్రాలు ప్రవేశపెట్టబడినాయి దున్నటంనుంచి, పంట కోయటం వరకు, గింజరాల్చటం క్రిమి సంహారి మందులు చల్లటం చివరకు ఎరువులు వేయటంకూడా యంత్రాల ద్వారానే జరుగుతున్నది. ప్రతి గోధుమ సాగుకు కొత్త యంత్రాలను సృష్టించారు

తమ ప్రపంచ పర్యటనానుభవాలపై ప్రసంగిస్తున్న శ్రీ పాటిల్ తమ మొత్తం పర్యటనలో ముఖ్యంగా తన దృష్టిని ఆకర్షించిన విషయం "తటస్థ" దేశాలపట్ల అమెరికా వైఖరిలో వచ్చిన మార్పులని అన్నారు "మనలో లేనివారంతా మనకు వ్యతిరేకులే" అన్న భావం అమెరికన్లలో పూర్తిగా తొలగిపోయినదనిఅన్నారు.

కేంద్ర రెవెన్యూలలో హెచ్చువాటా

ఆర్థిక సంఘాన్ని కోరగలమని విధానసభలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి హామీ

(ఆంధ్రభూమిప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5

వివిధపన్నులద్వారా వసూలైన మొత్తాలలోనుంచి రాష్ట్రాభివృద్ధికి హెచ్చువాటా కేటాయించాలని ఆగస్టు 7 వ తేదీనాడు ఇక్కడికి వస్తున్న మూడవ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం విన్నవించగలదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విధానసభలో అన్నారు.

ఆర్థిక సంఘం నగరంలో ఐదు రోజులు ఉంటుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వ్యక్తపాదించిన ఒక అనధికార తీర్మానాన్ని వ్యతిరేకినూ ఆర్థికమంత్రిపై విషయం చెప్పారు. ఆదాయపన్ను, కార్పొరేషన్ పన్నులో నూటికి 75 వంతులు. అన్ని కేంద్ర ఎక్సైజ్ సుంకాలలో నూటికి 50 వంతులు. కేంద్ర ఎక్సైజ్ సుంకాలపై అదనపు సుంకాల ద్వారా లభించే పూర్తి మొత్తము రైల్వే ఛార్జీలపై ఇటీవలి వరకు విధిస్తూ ఉన్న (ఇప్పుడు ప్రాతిపదిక ఛార్జీలో కలిపివేశారు.) పన్ను ద్వారా వసూలైన మొత్తాన్ని రాష్ట్రానికి కేటాయించాలని శ్రీ వావిలాల తీర్మానం కేంద్రాన్ని కోరుతున్నది.

కేంద్ర ప్రభుత్వం భవనాల నిర్మాణం నిమిత్తం చండీగడ్ అహమదాబాద్, భువనేశ్వర్‌లకు పెద్ద మొత్తాలను కేటాయించినదని ఆంధ్రప్రదేశ్‌కు కానీకూడా ఇవ్వలేదని శ్రీ వావిలాల అన్నారు. ప్రతి విషయంలోను కేంద్రం మన రాష్ట్రంపట్ల పక్షపాతల్లి వైఖరిని అవలంభిస్తున్నదని అయన అన్నారు

కేంద్ర వైఖరి కారణంగా రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటం లేదని పరిశ్రమలుంటే తప్ప ఆర్థిక వ్యవస్థ విస్తృతం కాజాలదని అయన అన్నారు రాష్ట్రానికి న్యాయం చేయాలని అయన ఆర్థిక సంఘాన్ని, కేంద్రాన్ని కోరారు.

సమాధాన మిస్తూ ఆర్థిక మంత్రి రాష్ట్ర అవసరాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం దృష్టికి తీసుకుని రాగలదని, సభ్యులు కూడా ఆర్థిక సంఘాన్ని కలిసి విషయాలు వారికి తెలియ పరచాలని అన్నారు. సభలో ఈ తీర్మానంపై చర్చ జరపటం సబబుకానీ కాదని అన్నారు.

మంత్రిహామీని పురస్కరించుకొని శ్రీ వావిలాల తమ తీర్మానాన్ని వదులుకొన్నారు.

సోవియట్ ప్రధాని ట్యునీషియా పర్యటన

మాస్కో ఆగస్టు 5

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ట్యునీషియా సందర్శించగలరని ట్యునీషియా విదేశాంగ మంత్రి నేడిక్కడ అన్నారు.

విద్యామంత్రితో శాసనసభకు పోటీ

మండపేట, ఆగస్టు 5

తూర్పుగోదావరి జిల్లా పామర్రు నియోజకవర్గంనుండి విద్యామంత్రితో పోటీ చెయ్యడానికి మిగిలిన పక్షాలన్నీ ఒడంబడిక చేసుకోనున్నట్లు తెలుస్తున్నది ఈ విషయమై కమ్యూనిస్టుపార్టీకూడా ఇతర పార్టీలతో చేతులు కలపగలదట. (ఎ.పి.)

కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశం

పర్గగడ కోటయ్య ప్రవర్తనపై చర్చ జరిగకపోవచ్చు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5

రేపు సాయంకాలం 6 గంటలకు జరగనున్న కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశం అజెండాలో రెండే అంశాలున్నాయని పార్టీ కార్యదర్శి శ్రీ పి వి రాజేశ్వరరావు ద్వారా తెలిసినది

ఆ అంశాలు ఇవి ఈనాంభూముల ముసాయిదాబిల్లు. ఇజారాభూముల బిలు.

ప్రచారంలో ఉన్నవదంతులకువిరుద్ధంగా శ్రీ పర్గడకోటయ్య ప్రవర్తనపై చర్చ జరపాలని కోరుతూ ఇంత వరకు పార్టీ కార్యాలయానికి నోటీసేదీరాలేదు

పార్టీ నాయకుడు అనుమతించిన పక్షంలో ఈ విషయాన్ని సమావేశంలో లేవనెత్త టానికి అవకాశం లేకపోలేదు. కాని అలా చేసినట్లయితే ఇప్పుడు సమసి పోయిన పాత విభేదాలు తిరిగి తలెత్తవచ్చు.

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శ్రీ జి జగన్నాథరాజు అనే శాసనసభ్యుడు గత బడ్జెట్ సమావేశంలో గోదావరి అనకట్టకింద అయకట్టు నిర్ణయం విషయంలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుపై తీవ్రమైన ఆరోపణలు చేశారు మాజీ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ముఖ్యమంత్రిపైనా రవాణా మంత్రిపైన ఇలాటి ఆరోపణలు చేశారు. ఈ విషయాలను పార్టీ సమావేశంలో లేవనెత్తటం జరగలేదు.

ఒక వేళ ఈ అంశాన్ని లేవనెత్తటం జరిగినా దీనిపై నిర్ణయం గైకొనే అధికారం కార్యవర్గానికి వదలివేయబడటం సంభవమని పార్టీవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రోడ్డు రవాణా సంస్థ వ్యవహారాలు

విధాన సభలో ప్రశ్నలవర్షం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5

రోడు రవాణా సంసకు చెందిన బస్సుల హీనస్థితి, నిరీత వేళలకునిర్దేశిత స్థలాలలోఅవిరాకపోకలుసాగించలేక పోవడంపైన విధాన సభలో నేడు చాలా మంది సభ్యులు ప్రశ్నలు వేశారు.

మలక్‌పేటలోవున్న ప్రభుత్వోద్యోగుల వాడనుంచి బస్సుల రాకపోకలు తగినంతగా లేవన్న అంశం నిజమెనది కాదని ప్రణాళికల మంత్రి శ్రీపిడతలరంగారెడి రవాణా మంత్రి తరపున శ్రీ వేమయ్య ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

మలక్‌పేటలోని ప్రభుత్వోద్యోగుల వాడకు వచ్చే అక్కడనుంచి బయలుదేరే బస్సులలో ప్రయాణీకులరద్ద విపరీతంగా వుంటుందనీ మంత్రిగారి జవాబు సత్యదూరమైనదనీ శ్రీ వేమయ్య అన్నారు. తన జవాబు సత్యానికి చేరువగానే వుందని కోరి మలక్‌పేటన మధ్య 48 సార్లు బస్‌లు తిరుగుతున్నాయని మంత్రి శ్రీ రంగారెడ్డి అన్నారు సచివాలయం- మలక్‌పేటల మధ్య 10 సార్లు, హైకోర్టు మిలక్‌పేటల మధ్య 10 సార్లు బస్‌లు తిరుగుతున్నాయన్నారు.

ఖమ్మం హైదరాబాదుల మధ్య నేరుగా డీలక్స్ బస్సును నడిపే ప్రతిపాదనను పరిశీలించమని రోడ్డురవాణా సంస్థకు ప్రభుత్వం సూచిస్తుందని శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. ఈ సంవత్సరంలో 15 రెండంతస్థుల బస్సులు 8 డీలక్స్ బస్‌లనురోడు రవాణా సంస్థ అదనంగా నడుపుతుందని శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియ చేశారు. ఒక రెండంతస్థులబస్ నిర్మాణానికి రు. 1,10,000 ఖర్చు అవుతుందనీ, ఒక డీలక్స్ బస్ నిర్మాణానికి రు. 52 000 ఖర్చవుతుందనీ అన్నారు. కొత్త మార్గాలలో కూడా డీలక్స్ బస్సులను ప్రవేశ పెట్టాలని రోడు రవాణా సంస యోచిస్తున్నదనీ పేర్కొన్నారు తిరుపతి- విజయవాడల మధ్య డీలక్స్ బస్‌లు నడపడం ఇంకా రెండు మూడునెలలలో ప్రారంభం కాగలదన్నారు. ఒంగోలు, నాగార్జున సాగర్‌ల మధ్య డీలక్స్ బస్‌ను నడపాలన్న ప్రతిపాదన లేదని అందుకు కారణం అరసాదారి బాగుండకపోవడమే నని అన్నారు. తిరుపతి - విజయవాడల మధ్య డీలక్స్ బస్‌ను నడపడం ప్రారంభించేంత వరకూ మైలుకు 9 నయాపైసల చొప్పుననే వసూలు చేస్తూవుంటారని అన్నారు. ఈ రేటు రోడ్డు రవాణా సంస్థ మామూలుగా వసూలు చేస్తున్న రేటేనని అన్నారు

ప్రైవేట్ బస్‌ల యజమానులు వసూలు చేసే రేటు కంటె రోడు రవాణా సంస్థ వసూలు చేసే రేటు అధికంగానే వున్నా రోడ్డు రవాణా సంస బస్సులు ఆశాకర్యంగానే వుంటున్నాయని శ్రీ బసవ మనయ్య అనగా అటువంటి సమాచారం ప్రభుత్వానికి అందలేదని మంత్రి జవాబిచ్చారు.

సాంఘిక జీవన కేంద్రాలుగా సమాజాభివృద్ధి బ్లాకులు

రూపొందగలవని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆకాంక్ష

బొంబాయి ఆగస్టు 5

రష్యాలో సమిష్టి వ్యవసాయక్షేత్రాలవలె, మనదేశంలో సమాజవికాస కేంద్రాలు గ్రామీణ సాంఘిక జీవనానికి కేంద్రాలుగాచూడాలన్న అకాంక్షను కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ యస్" కె. పాటిల్ నేడు ప్రకటించారు

ఈ రోజుసాయంకాలం ఇక్కడ భారత అమెరికాసంఘంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ సమిష్టిక్షేత్రాలలోని మంచివిషయాలను స్వీకరించి సంతమాత్రాన కమ్యూనిస్టు సిద్ధాంతాలను అంగీకరించినట్టు భావించరాదనిఅన్నారు. నిజానికిసమష్టివ్యవసాయం రష్యాలోకన్న ఇజ్రాయిల్‌లో ఎక్కువగా అభివృద్ధి చెందినదని శ్రీ పాటిల్ అన్నారు.

పంచాంగం

ఆదివారం

6 ఆగస్టు, 1961

శ్రీ క్లిష్ట సంవత్సర ఆషాఢ బహుళ ఏకాదశి పూర్తి. రోహిణి పగలు 12-21 తర్వాత సాయంత్రం 6-26 మొదలు 8 10 వరకూ

వ్యాపారస్తులకు : మార్కెట్ బందు

రైతులకు నూతన పనులు ప్రారంభించుటకు, అన్ని వ్యవసాయపు పనులకు అనుకూలము.

మంచిచెడ్డలు ; ప్రయాణాలకు, పెద్దలను దర్శించుటకు, గృహములు మారుటకు, దేవతా పుణ్యకార్యాలకు వివాద పరిష్కారాలకు, కాంట్రాక్టులు అగ్రిమెంటులకు, మంచిది. సద్యోహ్నము దబ్బు లావాదేవీలకు ప్రతికూలము, గాయాలు, చిక్కులు రాగల సూచనలున్నవి.

అదృష్ట సంఖ్యలు : 7-9-1.

ఆంధ్ర భూమి

ఆదివారం ఆగస్టు 6, 1961

కాంగో భవిష్యత్తు

శ్రీ అడొలాప్రధానమంత్రిగా కాంగో కేంద్ర ప్రభుత్వం ఏర్పడినంత మాత్రాన కాంగో సమస్య పరిష్కారమైందని భావించేందుకు వీలులేదు. కటాంగా అధ్యక్షుడు షోంబే సమైక్యకాంగో అవతరణకు ప్రతిబంధకాలను కల్పించడానికి చేయని ప్రయత్నం లేదు. కాంగో జాతీయ పార్లమెంటు సమావేశం జరక్కుండా చేయాలని చివరి నిమిషం వరకూ ప్రయత్నించారు. స్టానివిల్లీ ప్రభుత్వ ప్రతినిధులు లుముంబా అనుయాయులు శ్రీ గిజెంగా నాయకత్వాన కాంగో అధ్యక్షుడు కసవూబుతో సహకరించడం వల్ల ప్రభుత్వ నిర్మాణం సాధ్యమైంది. లుముంబా అనుయాయులు కసవూబుతో సహకరించరని ఆశించి షోంబే స్వతంత్ర కటాంగా స్థాపనకు తీవ్రంగా కృషి చేశారు ఇంకా చేస్తున్నారు అయితే వీరి కృషికి పూర్వం లభించిన బెల్జియం సహాయం ఇప్పుడు లభించడం లేదు; ఇకముందు లభించదు.

అధ్యక్షుడు కసవూబు వెఖరిలో వచ్చిన మార్పే కాంగో కేంద్ర ప్రభుత్వ స్థాపనకుతోడ్పడింది కాంగో ప్రథమ ప్రధాన మంత్రి లుముంబా అయినప్పటికీ, ఆయన రాజకీయవారసుడు అయినగిజెంగా ఉపప్రధాన మంత్రి పదవిని స్వీకరించి ఐక్య కాంగో అవతరణకు దోహదం చేశారు. గిజెంగా ప్రధాన మంత్రి పదవికి పోటీ చేసి ఎన్నికై వుంటే పశ్చిమ రాజ్యాలు తిరిగి జోక్యం కల్గించుకొని వుండవచ్చును. కాంగోలోని ప్రతీపశక్తులుకూడా గిజెంగా ప్రభుత్వం ప్రవర్తించడానికి వీలుగాని పరిస్థితులను కల్పించి యుండవచ్చును. కాంగో ప్రథమ ప్రధానమంత్రిగా ఎన్నికైనా లుముంబా ఏమి సాధించలేక పోయినారు. గిజెంగా ప్రధాన మంత్రిగా ఎన్నికై వుంటే ఆ చరిత్రే పునరావృత్తమై వుండేది. కాంగో ప్రజల శ్రేయస్సును ఆకాంక్షించి ఎంతో దూరదృష్టితో గిజెంగా వ్యవహరించారు.

అడొలా ప్రభుత్వం కాంగోలోని అన్ని రాష్ట్రాల విశ్వాసాన్ని పొందగలదని ఆశించడానికి పార్లమెంటు ఏకగ్రీవంగా ఈనియామకాన్ని ఆమోదించిడమే ఆధారం. కటాంగా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి ప్రధానమంత్రికి అడొలాకు స్వాగతం చెప్పింది. ఈ ప్రభుత్వం నిర్వర్తించవలసిన బాధ్యతలు అత్యంత గురుతరమైనవి. గిజెంగా ఉపప్రధానమంత్రి పదవిని అంగీకరించినా, అధ్యక్షుడు కసవుబూతో పూర్తిగా సహకరిస్తారనే భావం కలగడం లేదు. ఐక్యరాజ్యసమితికి ఆయన వ్రాసిన లేఖల్లో సమితి కసవూబు దురర్థతకు సహాయపడుతున్నట్లు ఆరోపించారు. అయితే గిజెంగా సమితి కార్యదర్శికి ఉపప్రధానమంత్రి పదవిని స్వీకరించడానికి పూర్వం వ్రాసినందువల్ల ఇప్పుడు కసవూబు, గిజెంగాలమధ్య సమాధానం కుదిరి వుండవచ్చును.

అడొలా ప్రధానమంత్రిగా ఏర్పడిన ప్రభుత్వం సవ్యంగా, సక్రమంగా పని చేయలేని పరిస్థితులు ఏర్పడితే కాంగోకు భవిష్యత్తు వున్నదా లేదా అనే భయాందోళనలు కలుగక తప్పదు. కాంగో విచ్ఛిన్నమై, వివిధ రాష్ట్రాల మధ్య అంతర్యుద్ధాలు ప్రారంభమై దేశం సర్వనాశనం కావచ్చును. విదేశీ జోక్యానికి అవకాశం లేనివిధంగా, సమితి ప్రమేయం అవసరంలేని విధంగా ఈ నూతన ప్రభుత్వం వ్యవహరించవలసివుంటుంది. ప్రధానమంత్రి, ఉపప్రధాన మంత్రులు, అధ్యక్షుడు గత విషాదచరిత్రను విస్మరించి సామరస్యంతోనూ, సఖ్యతతోనూ వ్యవహరించగలరని ఆశిస్తున్నాం

భారత దేశంలో కార్మిక విద్య

యం. జి. రామచంద్ర

పంచవర్ష ప్రణాళికల అమలు కృషిలోనూ, పారిశ్రామిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే కృషిలోనూ కార్మికులు పాల్గొనడానికి ఒక పెద్ద అవరోధం వారి నిరక్షరాస్యత అజ్ఞానం ఆర్థిక పురోభివృద్ధి గమ్యమైపు భారత దేశం పయనిస్తున్న ఈ తరుణంలో కార్మిక వర్గం యొక్క అజ్ఞానం అనండి నిరక్షరాస్యత అనండి నిరర్థకంగానే పరిణమించగలదు. సామ్యవాదం, సహకారం ప్రాతిపదికలుగా గల్గిన సమాజం నిర్మాణంలో తమ తమ బాధ్యతలను నిర్వర్తించగలిగిన శక్తి వంతులుగా కార్మికులను తయారు చేసే నిమిత్తం వారికి విద్యావకాశాలను కల్పించడానికి ప్రత్యేక చర్యలను తీసుకోవాలి.

పంచవర్ష ప్రణాళికల అమలు ఫలితంగా పారిశ్రామికీకరణ వేగం పెరగడంతో 1976 నాటికి పారిశ్రామిక కార్మికుల సంఖ్య నాలుగింతలు అధికమవుతుంది. వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో ఉత్పత్తి అవకాశాలు పెరగడం, పరిశ్రమల విస్తృతి పెరగడం సంభవమే పారిశ్రామికకార్మికులసంఖ్య పెరగడంతో ప్రత్యేక చర్యలను తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.

భారత దేశంవంటి వెనుకబడిన దేశాలలో ఈ కార్మికులు గ్రామీణ ప్రాంతాలనుంచే వస్తారు. ఇందువలన కొన్ని ప్రత్యేకమైన సమస్యలు ఉత్పన్నమవుతాయి పట్టణాలలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితులు పరిస్థితిగతులకు అలవాటు పడటానికి సంబంధించిన ఇబ్బందులు తలెత్తుతాయి

కనుక, కార్మికులకు విద్యావకాశాలను కల్పించడం అత్యవసరం. కార్మికులకు విద్యగరపక పోయినా శిక్షణ యివ్వక మన ప్రణాళికలు, పథకాలు- అజ్ఞానం నిరక్షరాస్యతనే బండలపై నడుపుతూనే పోతాయి.

కార్మికవిద్య అంటే ఏమిటి ?

కార్మిక విద్యను అనేక విధాలుగా నిర్వచించవచ్చు. సమాజంలో ఒక వర్గానికి వలసిన (కార్మికులుకాని కార్మిక వరంకాని అనవచ్చు) విద్య అని నిర్వచించవచ్చు. విద్యాంశాలను బట్టి కూడా నిర్వచించవచ్చు. ఉదాహరణకు- కార్మికుల సమస్యలకు సంబంధించిన విద్య, ఒక పద్ధతి అదర్శాలకూ. విధానానికి సంబంధించిన విద్యను కార్మిక విద్య అనవచ్చు విద్యాబోధన చేస్తున్న సంస్థల పరంగాకూడా కార్మిక విద్యను నిర్వచించవచ్చు విద్యాబోధనకు సంబంధించిన ట్రేడ్‌యూనియన్‌ల లేక సహకారసంఘాల కార్యకలాపాలను కూడా "కార్మిక విద్య" శీర్షికలోనే చేర్చవచ్చును ఒక్క వాక్యం చెప్పాలంటే కార్మికులకు బోధించిన విద్యే "కార్మిక విద్య".

కార్మికవిద్య అవసరం

కార్మికవిద్య అవసరం ప్రముఖంగానే వుంది. పరిశ్రమలు అభివృద్ధి చెందడం, సాంకేతిక విజ్ఞానప్రభావం సమాజంలో కార్మికపాత్ర ప్రముఖంగా వుండటం, ట్రేడ్ యూనియన్‌ల సంఖ్య పెరగడం వలన పరిస్థితి జటిలంగానే వుంటుంది.

సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందడంవలన ఉత్పత్తి సాధనలో కార్మికుల పాత్ర యంత్రాల వినియోగం పెరగడంతో కార్మికులకు దొరికే తీరిక సమయాలు దీర్ఘంగా వుండటానికి సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయి.

వెనుకబడిన ప్రాంతాలలో ప్రాథమికవిద్య శిక్షణలకు సంబంధించిన సమస్యలే కాక అధికోత్పత్తి సాధనకుగాను తమశక్తి యుక్తులను అభివృద్ధి చెందించుకునే మార్గాలను దురించి కార్మికులకు చెప్పడం, సాంఘిక పరమైన, ఆర్థికపరమైన తమ బాధ్యతలను నిర్వర్తించేలా కార్మికులకు బోధపరిచేయడం వంటి సమస్యలు కూడా వుంటాయి.

పునాదిగా ప్రతి కార్మికునికి ప్రాథమికవిద్య అవసరం తాను పనిచేసే సంస్థలో సమర్థుడైన వ్యక్తిగా పరిగణింపబడటానికి కార్మికునికి సాంకేతిక పదమైన విద్యకూడా అవసరం అ కార్మికుడు కనుక ఒక ట్రేడ్ యూనియన్‌లో సభ్యుడు అయివుంటే ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి సంబంధించిన అంశాలనన్నిటినీ అతడు తెలుసుకోవలసి వుంటుంది తన వైయక్తిక అభివృద్ధికి, సాంఘిక పరమైన ప్రయోజనాల సంరక్షణకూ కార్మికునికి అటువంటి విద్య దోహదం చేయాలి. విద్య శిక్షణ అనేవి జీవితకాలం అంతా కొనసాగే అవిచ్ఛిన్న అంశాలు, పరస్పరాశ్రయమైనవి కూడాను. ఆధునిక కాలంలో వాటి ప్రాధాన్యతను అందరూ గుర్తించారు.

అంతర్జాతీయ పనితల ఉడుపుల తయారీకార్మికులసంఘంలో విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ మార్క్ స్టార్ ఇలా వ్రాశారు: "డాక్టర్. టీచర్, ప్రీచర్ (మతాచార్యుడు) లాంటి వాళ్ళకి శిక్షణ ఎందుకివ్వాలి అని ఎవ్వరూ ప్రశ్నించరు. సేల్స్‌మెన్‌గా తయారవడానికి ఇన్సూరెన్సు పాలిసీలను భాగా అమ్మడానికి కావలసిన సంభాషణా చాతుర్యాన్ని అలవర్చుకోవడానికి కళాశాలల్లో విద్యాభ్యాసం కావిస్తారు.

కార్మిక నాయకులకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ కార్యకర్తలకు, వారివర్గం గురించివారు తెలుసుకొనేంతగా ఆవర్గం సమస్యలను పరిష్కరించే చాతుర్యం అలవడేంతగా, విద్యాభ్యాసం చేయడం అవసరం వైద్యం, శాస్త్రం, న్యాయశాస్త్రంలలో స్త్రీ పురుషుల నిపాతులవటం సమాజానికింత అవసరమో కార్మిక విద్యకూడా అంత అవసరమే.

(ఇంకా వుంది)

రష్యా కమ్యూనిస్టు ప్రణాళికలో మార్పు

వ్యక్తి పూజను తొలగించి, ప్రజాస్వామ్యాన్ని అధికం చేసే సంకల్పం

మాస్కో, ఆగస్టు 5

క్రమ్యూనిను పారీలోకి క్రొత్తవారిని ఆకర్షించి, పారీలో ప్రజాస్వామ్యాని అభివృద్ధి చేసేందుకు సోవియట్ కమ్యూనిష్టు పార్టీ ఒక క్రొత్త ప్రణాళికను ప్రకటించింది.

స్టాలిన్, వ్యక్తి పూజ సిద్ధాంతాన్ని ఖండించే ధోరణిని తొలగించడంకూడా యీ ప్రణాళిక ఉద్దేశ్యం.

స్టాలిన్ మరణానంతరం పార్టీ ప్రణాళికను సమగ్రంగా సమీక్షించటం ఇదే మొదటిసారి. ఇవాళ ఉదయం పత్రికలలో రెండు పేజీలలో యీ సమీక్షను ప్రచురించారు.

అక్టోబరులో జరిగే పార్టీ మహాసభకు కార్యదర్శి శ్రీ ఫ్రోల్ కొజ్లాప్ యీ ప్రణాళికను సమర్పిస్తారు.

గత వారంలో ప్రచురించిన పార్టీ కార్యక్రమానికి ఇది అనుబంధంగా ఉంటుంది. ఆ కార్యక్రమాన్ని అక్టోబరు సభకు కృష్చేవ్ సమర్పిస్తారు.

పార్టీ కాంగ్రెస్‌ను మహాసభలో మధ్యలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయటానికి ఇందులో అవకాశం కల్పించారు. కేంద్ర సంఘం యీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. లేక పార్టీ సభ్యులలో 3 వ వంతు మందికోరినా యీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.

మధ్య మధ్య పార్టీలోకి క్రొత్తవారిని చేర్చుకొనేందుకుకూడా అవకాశం కల్పించారు.

సాధారణంగా 4 ఏండ్లకొకసారి జరిగే ప్రతి కేంద్ర సంఘ ఎన్నికలోను 4 వ వంతు మంది సభ్యులు పదవీ విరమణ చేయాలి

క్రింది సంఘాల ఎన్నికలలో 3 వంతు మంది సభ్యులు పదవీ విరమణ చేయాలి.

కేంద్రకమిటి సభ్యులను కాని ప్రత్యామ్నాయ సభ్యులనుకాని తొలగించాలంటే, మహాసభలో మూడింట రెండువంతుల మెజారిటి అంగీకరించాలి. ఓటింగు రహస్యంగా జరగాలి.

పారీ ప్రధానకార్యాలయం సమిష్టి భావం అని యీ ప్రణాళికలోని 28 వ సూత్రం స్పష్టీకరిస్తున్నది

వ్యక్తిపూజను, పార్టీ అంతర్గత ప్రజాస్వామ్య ధిక్కరణను పార్టీ సహించదనీ, ఇవి లెనిన్ ప్రతిపాదించిన పార్టీ జీవితసూత్రాలకు విరుద్ధమనీ అన్నారు.

పరువగా 3 వపాలు పదవిలో ఉన్న పార్టీ కార్యవర్గాల సభ్యులంతా నాలుగింట 3 వంతులమంది దృఢపరుస్తేనే తప్ప లేకపోతే పదవులు విరమించాలి.

స్వల్పాదాయం కలవారికి పార్టీ రుసుంను తగ్గించారు. నెలకు 50 రూబుల్లకు లోపుగా సంపాదించే వారికి పార్టీ సభ్యత్వరుసుం 10 కోపెక్కులుగా నిర్ణయించారు.

300 రూబుల్లుకుపైగా ఆదాయం ఉన్నవారికి 3 శాతం రుసుం నిర్ణయించారు.

అయితే పార్టీ నిబంధనలుమాత్రం పూర్వంలాగానే 71 పేరాలున్నవి.

మెట్రిక్ తూకాలు

వాడనివారిని శిక్షించనులని అభ్యర్థన

విజయవాడ, ఆగస్టు 4

విజయవాడలో కొందరు వర్తకులు యిప్పటివరకు కూడా మెట్రిక్ తూకాలను, కొలతలను అమలు పరచక, పాత తూకాలనే వాడుచున్నారని. అట్టివారిపై ప్రభుత్వం తగిన చర్యగైకొనాలనే రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ జూలై 30 వ తేదిన యిచ్చట జరిగిన విజయవాడ కాఫీ రిటైలు కిరాణా అండ్ జనరల్ మర్చంట్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో తీర్మానించారు సభకు శ్రీ బొమ్మిరెడ్డి రామలింగస్వామి అధ్యక్షత వహించారు.

ఈ సంఘ ద్వితీయ వార్షికోత్సవము జరుపుటకు గాను ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీయుతులు పల్లపోతు శ్రీరామమూర్తి గుర్రింపు ఎల్లయ్య గార్లను ఎన్నుకొన్నారు.

రాష్ట్ర రిటైలు కిరాణా వర్తక మహాసభను ఏర్పాటు చేయుటకు గాను శ్రీయుతులు మద్దాలి వెంకటసుబ్బయ్య, పొట్టివెంకటేశ్వరరావు గార్లను ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

ఘాజియాబాద్ అభివృద్ధికి రు. 2 కొట్లు

లక్నో, ఆగస్టు 5

ఘాజియాబాద్ అభివృద్ధి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వంనుంచి రు. 2 కోట్ల ఋణం ఆగస్టు మాసాంతంలోగా చేరుకుందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆశిస్తున్నది.

స్థానిక పరిపాలన శాఖామంత్రి శ్రీ చతుర్భుజశర్మ ఘాజియాబాద్‌ను సందర్శించి ఈ పథక అమలుకు గల అభ్యంతరాలను తెలుసుకొన్నారు.

ఈ పథకానికి తుది మెరుగులు దిద్దటం ఒక నెలలో పూర్తి అవుతుందనీ, దీనివల్ల హిండన్, ఢిల్లీల మధ్య 5 లక్షల మంది వసించగల పట్టణం ఏర్పడుతుందనీ తెలుపుతున్నారు.

కాశేపల్లిగ్రామసహాయకుల శిక్షణ శిబిరం

తిరుపతి, ఆగస్టు 4

గంగాధర నెల్లూరు పంచాయతీ సమితికి చెందిన కాశేపల్లిలో యెనిమిదవ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరంయేర్పాటుచేయబడింది పాలిగుంట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఐ. ఎన్. సహదేవనాయుడు జాతీయపతాకాన్నావిష్కరించి సదస్యులకు స్వాగతం చెప్పారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. గంగమనాయుడు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ జి. ఎన్ పట్టాభిరెడ్డి శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పౌరసంబంధాల శాఖోద్యోగి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

జిల్లాపాడువు ఉద్యోగి శ్రీ వి. రామిరెడ్డి పొదుపు పథకంలో వివిధ పద్ధతులను వివరించారు.

పేపంజేరి అధ్యక్షుడు శ్రీ వి. వి. నరసింహారెడ్డి, గ్రామసేవక శ్రీ వి. కె. దొరస్వామి ఉపన్యసించారు. భూకు అభివృద్ధి ఉద్యోగి శ్రీ పి. సుబ్రహ్మణ్యం, సాంఘిక విద్యా సంచాలకుడు శ్రీ పి: రఘునాథరెడ్డి శిబిరాన్ని నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన వస్తుప్రదర్శనశాల యేర్పాటు చేయబడింది. శ్రీ పి ఎస్ సహదేవనాయుడు వందన సమర్పణ చేశారు.

ఏలూరు ఆగస్టు 4

సబుకు హైదయ్య, మరో అయిదుగురు చిన్న ముఠాలుగా చేరి అనేక దొంగతనాలు జేశారన్న నేరంపై ఒక్కొక్కరికి 9 నెలల కఠినశిక్ష విధిస్తూ ఏలూరు అడిషనల్ ముసబ్ మేజిస్ట్రేట్ శ్రీ పావన్నగౌడ్ తీర్పు చెప్పారు. 7 వ నేరస్తుడు ఇంకా దొరకలేదని తెలుస్తోంది

ప్రధాని జాతీయనిధికి ఒకరోజుజీతం విరాళం

భోపాల్ పురపాలక సంఘసభ్యుల నిర్ణయం

భోపాల్, ఆగస్టు 5

ప్రధాని జాతీయ సహాయనిధికి భోపాల్ పురపాలక సంఘ సభ్యులంతా తాము ఒక రోజు జీతాన్ని విరాళంగా ఇవ్వడానికి నిశ్చయించారు.

పురపాలక సంఘ నిధుల నుంచి ప్రధాని జాతీయసహాయనిధికి వెయ్యి రూపాయలు విరాళం యివ్వడానికి కూడా పురపాలక సంఘ సమావేశంలో నిర్ణయించారు.

లోకసభాసభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ భోపాల్ వచ్చినప్పుడు వారిని సన్మానించేందుకు రు. 500 మంజూరు చేశారు.

దక్షిణ కొరియా కొమింటాంగ్ చైనాలకు అమెరికా సహాయం

బురదలోపోసిన పన్నీరైందని సెనేటర్ విలియం ఫుల్ బ్రైట్ విమర్శ

వాషింగ్టన్, ఆగస్టు 5

దక్షిణకొరియా, కొమింటాంగ్ చైనాలకు అమెరికాచేసిన దానసహాయం మంజా బురదలోపోసిన పన్నీరు మాదిరిగా వ్యర్థమైపోయిందనీ, యీ సహాయంలో కొంతైనా భారతదేశానికి కాని, బ్రెజిల్‌కు కాని చేసిఉన్నట్లయితే ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదనీ సెనేటర్ విలియంఫుల్ బ్రైట్ అమెరికాసహాయ కార్యక్రమాన్ని విమర్శిస్తూ అన్నారు.

1962 లో అభివృద్ధి పథకాల క్రింద కేటాయించబడిన సూడవ వంతు నిధిని, ఆసియాలో ఆర్థిక రాజకీయ రంగాలలో కీలకదేశాలైన భారత పాకిస్తాన్, బ్రెజిల్‌లకు కేటాయించటం జరిగిందన్నారు.

1962 లో విదేశాల కివ్వవలసిన సహాయాన్నిగురించి కెన్నెడీ చేసిన ప్రతిపాదనను బలపరచామని అయన సెనెట్ చర్చలలో మాట్లాడుతూ అన్నారు.

భారత, పాకిస్తాన్, బ్రెజిల్, ఘనా, నైజీరియాలను అయన శ్లాఘించారు.

కొరియా, తైవాన్‌లలో వృధాగా వెచ్చించిన ధనంలో కొంతైనా భారతదేశంలోను, బ్రజిల్‌లోను వెచ్చించి ఉన్నట్లయితే, ఆ దేశాలు ఎంతో పురోగమించగలిగి ఉండేదన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 4

మద్రాసులో బడిపిల్లలకు పంచిపెట్టదానికి అమెరికానుంచి 40 లక్షల పౌనుల పాలపొడి ఆగస్టు 12వ తేదీనాడు ఈదేశానికి వస్తున్నది.

పుంగనూరులో లోకసహాయక సేవ

తిరుపతి, ఆగస్టు 4

జూలై మొదటి తేదినుండి ముప్పై తేదివరకు 525 మంది యువకులకు లోక సహాయక సేవ శిక్షణ శిబిరం యేర్పాటు చేయబడింది జూలై 30 న స్నాతకోత్సవాన్ని యేర్పాటు చేశారు జిల్లాకలెక్టరు శ్రీ బడేసు అహమ్మద్ తహసీరు అధ్యక్షత వహించి, సైనిక వందనం స్వీకరించారు.

ప్రత్యేకాహ్వానంపై జిల్లా సహకార సంబంధాల శాఖోద్యోగి శ్రీ ఎస్ దొరస్వామిరెడ్డి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. సంపతరావు నాయుడు సమితి ప్రతినిధి శ్రీ వి. మునిరెడ్డి, తదితరులు హాజరయ్యారు.

శిక్షణశిబిర నిర్వహణాధికారి మేజరు ఎస్. కె. దత్తా నెలరోజులు జరిగిన కృషిని వివరించే నివేదికను సమర్పిస్తూ, శిబిరోద్దేశాలను వివరించి శిక్షణ పొందిన అభ్యర్థులకు యువకులకు పోలీసు మొదలైన శాఖల్లో ఉద్యోగాలు చూచి పోత్సహించడం సమంజసమన్నారు.

శిబిర నిర్వహణా కాలంలో శ్రీయుతులు ఎస్. దొరస్వామి, వి. రామిరెడ్డి, జి. రామకృష్ణయ్య, డా. ఎస్. కేపాచార్లు, మురారి ఎస్. శ్యాముల మున్నగువారు వివిధ అంశాల గూర్చి ఉపన్యసించారు. స్వ.వి)

రాజమండ్రి బంగారు వెండివర్తక సంఘం

రాజమండ్రి, ఆగస్టు 4

రాజమండ్రి స్వర్ణరజత - రత్న వర్తక సంఘవార్షిక సర్వసభ్య సమావేశము నగర వాణిజ్యమండలి అధ్యక్షులైన శ్రీ దేవత రామమోహనరావు అధ్యక్షతను స్థానిక సత్రంలో యీ నెల 30 తేదీన జరిగింది. ఐక్యతలో సంఘాన్ని పటిష్టం చేసుకొని ఋజువర్తన వ్యాపారంచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను అర్జించగలరు రామమోహనరావు ఉద్బోధించారు.

నూతన సంవత్సరానికి యీ క్రింది పాలకవర్గం ఎన్నికైనారు. శ్రీ మామిడి వెంకటరాజు (అధ్యక్షులు) శ్రీ వంకాయల సన్యాసిరావు (ఉపాధ్యక్షులు) శ్రీ కుడిపూడి మిత్రం (కార్యదర్శి) పాలకవర్గ సభ్యులను చేర్చుకునే అధికారంతో సర్వసభ్యవర్తక సత్రం పాలకులుగా శ్రీ సేట్ మురళీధరరాంకుమార్ (అధ్యక్షులు) శ్రీ కశిరెడ్డి సోమరాజు (కార్యదర్శి) ఎన్నికైనారు.

సర్వశ్రీ వెత్సాను బ్రాహ్మణ్యం అలు ఎరకయ్య నాగుమిల్లి శ్రీనుగోపాలరావు కుడుపూడి సత్యం, కశిరెడ్డి సోమరాజు ప్రసంగించారు.

విశ్వశాంతియాగం

ఆగస్టు 16 ప్రారంభం

హైదరాబాదు ఆగస్టు. 5

సికింద్రాబాద్‌లోని లాలాగుడి శివాలయంలో ఆగస్టు 16 నుండి అష్టోత్తర శత హోమకుండములలో లోక కళ్యాణార్థము విశ్వశాంతి మహాయాగము జరుగనున్నది ఈ క్రతువు 11 రోజులు సాగుతుంది

తిరుమలఘిరి ఉన్నత పాఠశాల

విద్యార్థిసంఘ ఎన్నికలు

సికింద్రాబాద్, ఆగస్టు 5

తిరుమలగిరిలోని జిలా పరిషత్తు ఉన్నత పాఠశాలవిద్యార్థి సంఘానికి యీ నెల 4 వ తేదీలలోజరిగినఎన్నికలలో యీ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు శ్రీ విలక్ష్మణ్ (11వ తరగతి) కార్యదర్శి శ్రీ ఎ. డేవిడ్ (10వ తరగతి) తమిళసంఘం కార్యదర్శి శ్రీ వి. వీరరాఘవేశన్ తెలుగు సంఘం కార్యదర్శి శ్రీ ఎ. అంజయ్య (11వతరగతి) కార్యనిర్వహకవర్గం యన్ మైసయ్య, ఎ. నారాయణ డి. రామారావు.

గణేశ్ ఆలయంలో పురాణ కాలక్షేపం

సికింద్రాబాద్, ఆగస్టు 4

బ్రహ్మశ్రీ గుళ్లపల్లి బుచ్చిరామశాస్త్రిగారివే సికిందరాబాద్ రైల్వే స్టేషన్ సమీపమునగల, శ్రీ గణేశ్ ఆలయంలో ప్రతిదినమూ సాయంకాలము గం॥ 6-30 ల నుండి గం॥ 8 00 ల వరకు గణపతి పురాణ కాలక్షేపము జరుగుతున్నది

జనవాణి

చేనేత నాయకుల ప్రకటనలు

అయ్యా!

ఆంధ్ర తెలంగాణా చేనేత సహకార సంఘాల పరిపాలకవర్గము గూర్చి కారుపతిలో సమావేశం జరిగిన నాటి నుండి ఈ వ్యవహారం రచ్చబండగా మారుట మాటకు దురదృష్టకరమైనా సమయమే అయినా తప్పదు. ఇక ప్రాంతీయ సంఘాన్ని గూర్చి మరికొన్ని ప్రాంతీయ సంఘాలు నిందాపూర్వకంగా ప్రకటనలు చేశాయి. అయా సంఘాల వ్యవస్థ సక్రమంగా లేదని నష్టదాయకంగా ఉన్నదని అందువలన లీనీకరణ పని కిరాదన్న భావం యీ ప్రకటనలలో కనబడుతోంది కొన్ని ప్రకటనలలో వ్యక్తిగత దూషణలు కూడా చేయబడాయి తెలంగాణా ప్రాంతంలో చేనేత వారి శ్రామికుల శ్రేయస్సుకు అవిశ్రాంతి చేసే సహకారోద్యమ కర్తగా ఈ మహోద్యమానికి నాయకత్వం వహించిన రాష్ట్రమంత్రి శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీకి లఘు పరిశ్రమల శాఖ అప్పగించుట కేవలం అక్రమమన్న ఆరోపణ కూడా చేయబడింది. ఈ పరస్పరారోపణా ప్రకటనకూ వ్యక్తిగత నిందలకూ ప్రారంభోత్సవం చేసినవారు ఆంధ్ర చేనేత నాయకుడు శ్రీ ప్రగడ కోటయ్య.

లోపాలను సరిదిద్దుకోవటం అవసరమే. కాని అపోహాలు కల్పించే ప్రకటనలు సమంజసంకాదు అయా వందల సంఘాలలోని లాభనష్టాలన్నూ క్యేవస్థల సక్రమతనూ విచారణ చేయించ గలమని రాష్ట్రి లఘు పరిశ్రమల మంత్రి ప్రకటించిన తర్వాత కూడా ఇంకా ప్రకటనలు రావటం ఎంత మాత్రం ఆమోదనీయం కాదు.

లాభ నష్టాలు అసహజమైనవేం కావు-హైదరాబాదు కేంద్ర సంఘానికి అంతా నష్టమేనన్న ఆంధ్రి సోదరుల వాదనలో ఎంత మాత్రం పసలేదని కూడా హైదరాబాదు చేనేత సహకార సంఘం పెద్దలు చేసిన ప్రకటనవల్ల వెల్లడైంది. శ్రీ మాచాని సోమప్పవంటి బాధ్యతగల పెద్దలు ఆంధ్ర చేనేత సంఘంపై చేసిన అరోపణలకూ-వినుర్నలకూ ఆంధ్రి చేనేత సంఘం పెదలనుండి వచ్చిన ప్రతి ప్రకటనవల్ల ఎవరినీ సమాధాన పరచటం లేదన్నది నిస్సందేహం ఏది ఎలా ఉన్నా అందరికీ స్పష్టంగా కనుపిస్తున్న సత్యం ఏమిటంటే ఆంధ్రి చేనేత సంఘ నాయకులు వంత పోట్లకూ కోద్యమాన్ని తమరాజకీయ స్వార్థాలకువుపయోగించు కుంటున్నారన్నది సహకార సంస్థ అక్కడి చేనేత పారిశ్రామికోద్యమాన్ని ఇతోధికంగా అభివృద్ధి పరచడానికన్న శ్రీ ప్రగడ కోటయ్యాది కొందరి రాజకీయ దాహాన్ని సంతృప్తం తీరుస్తున్న దనటానికి ఈ సందర్భంలో చేయబడిన వారి ప్రకటనలే నిదర్శనం.

ఆంధ్ర చేనేత సంఘ నాయకుల ధోరణివల్ల వారిలో దురభిమానపు పాలు ఎక్కువే ఉన్నట్లు కనిపిస్తున్నది. వారు చేస్తున్న ఆరోపణలలో ఈ క్రిందివి ముఖ్యమైనవిగా కనుపిస్తాయి.

1-హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం నష్టంపైన నడుస్తున్నదనీ. రిజర్వుబ్యాంకు నివేదికను వారు ఉదహరిస్తున్నారు, రిజర్వుబ్యాంకు నివేదికలో ఎంత నష్టం వచ్చిందని ఉన్నదో కూడా వారికి తెలిసినట్లు తోచదు. ఒకసారి 11-14 లక్షలు నష్టమనీ, మరో మారు 15 లక్షల నష్టమనీ వారి ప్రకటనలలో వుంది.

వారి హృదయాలలో దాగివున్న స్వార్థము ఆంధ్రప్రదేశ్ చేనేత కేంద్ర సంఘానికి నాయకత్వం వహించాలన్న ఆశాంక్ష. నష్టంలో పని చేస్తున్న సంఘాన్ని రక్షించేస నష్టములేనంతా నడుస్తున్న సంఘం తాలూకు పరిపాలనను రాష్ట్రమంతటికి విస్తరింప చేయాలి. అని వారు ప్రకటించి తమ అంతరంగాన్ని చెప్పకనే చెప్పారు "సమీపంలో నడచు సంఘాన్ని రక్షించేయాలన్న ఆకాంక్ష. నష్టము లేకుండా నడుస్తున్న సంఘమును రాష్ట్రి వ్యాపం చేయుట అని ప్రకటించి తమ నాయకత్వాన ఉన్న ఆంధ్ర చేనేత సహకార సంఘము లాభములో నడుస్తున్నదని, హైదరాబాదు కేంద్ర చేనేత సంఘం నష్టములో నడుస్తున్నదని ఋజువు చేసి బాధ్యతను అనవసరముగా హైదరాబాదు మీద వేశారు. అందుకే "పక్క లో బాంబు" వంటి అస్త్రము గుర్తిస్తారని ఆంధ్ర చేనేత సంఘ నాయకులు వంత పోట్లకూ అనుకుంటూ తమ నాయకత్వాన ఆంధ్ర చేనేత సహకార సంఘము లాభములో నడుస్తున్నదని, హైదరాబాదు కేంద్ర చేనేత సంఘం నష్టములో నడుస్తున్నదని ఋజువు చేసి బాధ్యతను అనవసరముగా హైదరాబాదు మీద వేశారు. అందుకే "పక్క లో బాంబు" వంటి అస్త్రము గుర్తిస్తారని ఆంధ్ర చేనేత సంఘ నాయకులు వంత పోట్లకూ అనుకుంటూ తమ నాయకత్వాన ఆంధ్ర చేనేత సహకార సంఘము లాభములో నడుస్తున్నదని, హైదరాబాదు కేంద్ర చేనేత సంఘం నష్టముల

ఆంధ్రభూమి

6-8-1961 ఆదివారం

(గతవారం తరువాయి)

కావ్యాలోకం:-

శ్రీ విశ్వనాథ

నీ నవ్వులు సురుగులుగా
నీ వళులవి తరగలుగా
నీ కన్నులు వీనులుగా
నీ కరణిని ప్రవహించెదు....
ఓ హెూ కిన్నెరసానీ!

ఆ ప్రవాహమున నామెభర్త ఆమె సర్వస్వమును గాంచినాడు. ఆమె వెంట పరుగెత్తినాడు.

"ఈవు రసాకృతివౌటను
ఈ వైఖరి ప్రవహించితి
నేను శిలా హృదయుండను
పూనుదునె ధునీవైఖరి" (కిన్నెరా)

రసాకృతి యనుటలో నీటిరూపమని యర్థమున్నను రసము ఆకృతిగా కలిగినది. రస పర్యవసాయియైన హృదయమని వెలుపఁబడినది. నేను శిలా హృదయుండను అనుటతో నిది విశదమైనది. ఆమెకై యేడ్చి ఆయన కన్నులు మందగించినవి. స్వరము పన్నపడినది. కాయము కొయ్యబారినది. ఆ యేడుపు రొదలో తన దేహమును తానెఱుగక రాయి వోలె నైనాడు. కిన్నెర గమనమును శబ్దముచే స్ఫురింపఁజేయు గతిగల గేయచ్ఛంద మారంభింపబడినది.

కదిలింది కదిలింది
కదిలింది కదిలింది
కదిలి కిన్నెరసాని వొరుగుల్లు
పోయింది
సుదతి కిన్నెరసాని సుళ్ళుగా
తిరిగింది.

కిన్నెర నడిచినట్లె అనిపించినది. తరువాత కిన్నెర కాల్వఁగట్టినది. జంగారుతీగలో పానకమైనది కొబ్బరి పాలు వాగలు కట్టినట్లయినది. వెయ్యువులోకపారి పిడికినట్లయినది.

జలదేవతలవెంట
సాగి కిన్నెరసాని
తెలితారకలవెంట
వెలుగులా తోలింది.
తలిదువూపులవెంట
తావిలా తోలింది.
తెనుగుపాటలవెంట
తీపిలా తోలింది.

తెనుగు పాటల తీపికన్న సాదృశ్య మవసరము లేదు. కిన్నెరపాటలను భేదిచిన చో సత్యనారాయణగారికి శబ్దముపై గల సార్వభౌమత్వము స్పష్టమగును. కిన్నెర నృత్యమును వర్ణించిరి.

పిలుతేనెలా అత్పరలగొంతులా
గజ్జియల మ్రోతలా
కిన్నెరటులూగి ఇటులూగి
ధణ ధంగిణారాదధుం
గణ తక్కిణాం మద్దెలలమ్రోతతో
ఘలు ఘలునావెల్లు
వలపెల్లునాకొల్ల
జిగిబెళ్ళుకా ధగా ధగతాళ్ళుకా
కిన్నెర ప్రశస్తిని విని కడలి రాజు కామించినాడు. ఆ మెను చూడ వలయునని బయలు దేరినాడు.

తనకున్న మతియాద యెంతా
తనకున్న గౌరవంబెంతా
లోకాలు తప్పు త్రోవల పోవునా
యేని
పద్తి చెప్పగలట్టి సామంతుడి
రాజు
తానుగా దిగెనా
తప్పుదారుల కూ

సౌందర్య మనునది ఒక వాక్యమునందు పదమునందు సుండవచ్చునంటిమి. అట్టివే ఇందలి మర్యాద, గౌరవము అను పదములు. మర్యాద అనునది తెనుగున విశాలమగు అర్థములో వాడుదుము. 'వానికి మర్యాద తెలియదు' 'నా మర్యాద అంతయు పోయినది! సత్కారాదులు గౌరవము నందుట పొందుట అను నర్థములందున్నని కడలిరాజున కున్న మర్యాద యెంతటిది. మర్యాద అనగా 'ఒడ్డు' అని అర్థమున్నది మర్యాదా శబ్దమిచ్చట సొగసు కూర్చినది చక్కగా నమరినది. కిన్నెరసాని పాటలందు మణియొకటి గోదావరీ సంగమము వతికై దుఃఖించు కిన్నెర సోదార్చి గోదావరి తనలో కలిపికొనినది.

కోకిలమ్మ పెళ్ళి

ఇదియొక కథ. మూర్యాల సరము లందు రచియింపఁబడినది సుకుమారమైన కావ్యము. ఇది. 'తెలుగు' కోకిల కథ' చిలుకకు చిన్నప్పుడ మాటలు వచ్చినవి. కోకిలమ్మకు రాలేదట! చిలుక తల్లిని తల దండ్రులు గారాబుగా పెంచిరట కోకిలమ్మను ఊరికికోప పడుతూ డట తండ్రి. అందుకని దూరపు కొనలోనికి పోయెడి కోకిల. ఎప్పుడో యింటికి వచ్చెది.

వాన రోజులు వచ్చిపోగా
చలి పగళ్ళు సాగిపోగా
అకురాలుట ఆగి చిపురులు
వారిదరికి వయసు వచ్చినది.....
చివరులో ఈనల్ల పసిరిక
పూవులో తనెలో పలపల
చిలుక తల్లికి కోకిలమ్మకు
వయసు వచ్చింది!

చివరకు మాఱరాని కోకిల మధు రంగా కూసింది. పూవుల రాజుతో పెళ్ళి జరిగింది.

చిలుక తల్లి మహాన్వయంబున
నిలిచినవి సాంస్కృతిక వాక్కులు
కోకిలమ్మా తెనుగు పలుకూ
కూడ వెట్టింది!

'పోము పాట' యను మణియొక గేయ-కావ్యము పల్లె పాటలలోని ప్రాచీన బాణులయగా రచింపఁబడినది.

విశ్వనాథ పథశతి

సామాన్య లోక విషయమును చూచును. ఆ చూచుటలో భేదముండును. సామాన్యుడు సామాన్యముగా చూచును. మహా కవి యోగివంటి వాడు. 'భ్రమయోగిని కవి జన్మఁబడినాను' అయిన ఏది చూచినను వినినను ఒక విశేష దృష్టితో పరిశీలించును. సర్వము భావనావధిగఁజూచును. బ్రతుకున ననుభవించెనను నది ఒక పామరమైన యూహ.

ఒకరిమీద కోపమ్ములే దొకరి
మీదఁ
బ్రేమలే దూరక చమత్కరించును
కవి
జర ఈ లోకమది చమత్కార
మయము

ఎల్ల కాలంబు లందున నెల్లచోట్ల ఈ పంక్తి కవి సమయానుకూలముగ వ్రాసిన చాటుపద్య పంక్తి నమ. కొన్ని పద్యములు వ్యంగ్యముగా నుండును. కొన్ని తేలికయగు వర్ణనలతో, కొన్ని రమణీయ వాక్య రచనతో మండును. కొన్నింటిని వ్యాసమున పరామర్శించి వివరింతును. ఇది ఉపోద్ఘాత రచన మాత్రమే.

దేశము బానిసలైనపుడు మన మనస్సులు బానిసలైనవి. పాశ్చాత్యులు, వారి సాహిత్య వైదగ్ధ్యము చవులారఁదలఁచుకొని 'మనమెందు కులే!' 'మన సాహిత్య మెందుకులే' అని చప్పరించువారు అప్పుడు-ఇప్పుడు - ఎప్పుడును ఉన్నారు. వారిని గూర్చి కవి యిట్లనును.

అతడు పరదేశ కవి గ్రంథ
మందుకొనిన
గుణములేగుణమ్ములు జాళు
కొనగలేదు
అట్లనె స్వదేశ కవి గ్రంథ
మందుకొనిన
మతియు సనవలె వాని
విమర్శ శక్తి.
తెనుగు దేశాన యుపసలు
త్రిదశులైరి
మొట్టమొదట శాస్త్ర పురాణముల
నిరసన
పైన దేవుడు తీడన్న పట్టుదలయు
సూటిగా చిట్టచివఁకు
సోపశిలజము.

త్రిదశులనగా దేవతలని రూఢ్యర్థము. మూడు దశలుకలవారని యోగికము. ఇట్టి పదముచే నిది చమత్కరింపఁబడినది. ఆ చమత్కారమందు మందలింపున్నది. ఈయన పాటుపు లోకవర్గమునకు సంబంధించినవికావు.

చెలగి నీకును కర్తి నార్చించునటి
ప్రతిభలేదేని చక్కని బాటకలదు
శక్తిగలిగి ఎవ్వడు ప్రతిపక్షమును
నెక్కు
వానితో నీవు పత్రికాప్రైరమూను.

ఇది ప్రత్యక్ష సిద్ధము.

వ్యంగ్యముగా చమత్కరించిన కొన్ని పద్యముల స్పృశించి పంక్తి శత పరిచయమును వివరించెదను.

శతముఖుడు గౌతముని భార్య
కదకుపొంది
పుణ్య చరిత్రలను చిలుక
పలలయ యయ్యె
పిస్సరూపు పెదరదారి పిల్లపతికి
పలుకు చారలతో పెద
పులియ యయ్యె

పెదపులికి చారలు పొడుగుగా నుండును. అమె సుందరవారి పిల్ల. చేతిలో వెదురు బొంగులుండుట సహజము. అయన పెదపులి పలకన్నదుట పలితము.

వానికిమి మహారాజు వాని భార్య
పసల విధముల పోషణ
సలుపుచుండె
అతడు రేయెల్ల నా వీధి
యతుగు మీద
నిజము సుఖముగా వారితి
నిదురపోవు.

ఇది వివరించవలసినదేమియులేదు. ఇట్టి వెన్నియో యున్నవి. ఇట్లు వ్యంగ్యముగాఁజిప్పల యొకరిపై ద్వేషమున కాదు.

ఒకరి మీద దోషమ్ములే దొకరిమీదఁ
బ్రేమయును కిర్దుచమత్కరిం
చునుకవి
తనకు చెప్పయు తగులనందఁడను
గూడి
తాను గూడ నవ్వుట 'సముద్రాల
లోతు'

ఆంధ్రప్రశస్తి-పౌరుషము

ఈ రెండు పుస్తకములను గ్రాసి సత్యనారాణగారాంధ్ర జాతీయ కవియైనారు-మహాప్రబంధపు వాసనలు తిపెగ్రమ్మగా ఆంధ్ర సోదరులకు గళాంకముగా మనపూర్వాంధ్ర ధరాధినాయక కథామంజూషికారత్న గాథా పద్యావలిపేర హారి నుమనోదామము' కూర్చినాడు. ఆంధ్రీ విష్ణువు శాతవాహనుడు మొదలగు వారి ప్రతాపమునుగ్గడించినాడు. ఆంధ్రీ విష్ణువు శ్రీకాకుళాంధ్రాధినేత శ్రీకాకుళము శ్రీకృష్ణదేవి గరిష్ఠపాఠనరంగాపాతప్రాకారమైన పుణ్య భూమి అమె వేదకాలమునాటి ముత్తైదువవలె కన్పించినది. ఇట్లాంధ్రీ ప్రశస్తిలోని ప్రతిఖండికయు పూర్వాంధ్ర వైభవమును తెలుపునది. భావిసభోదయము నాకాంక్షించుట యున్నది వీరోత్సాహము ప్రోత్సహించినాడు. శాతవాహనుడు 'కోదండ బాహో విధ్వస్త దిగంతరాహితధరాప్రాణేశ చూడామణి గ్రీవా మంజులహార రత్నరుచిర శ్రీ పాద కంజుండు' ఈదీర్ఘ సమాసముతోదాని ఘనత కన్పడుచున్నది. చింగిపుర మును చూడగానే పూర్వాంధ్రరాజుల పేరు వినగానే ఆయనహృదంతరము ప్పందింపిపోవును. ఆయనలో పూర్వ జన్మవాసనా ఫలితముగా అట్టి అర్థిత భక్తి యున్నవి. 'ఏరాజు పంచెనో యివట శౌర్యపుపాయపమ్ములు నాగుల చవితి నాళ్ళు'.....
.....అట్టి చింగిరాజుల పాద పవిత్రతబ్బగర్భితమైన ఈ భూమి ఖండమందు అశ్వపులు జాన్తుర్జీ పచ్చవాంధ్రజనులు అనివా పోవును. పది పద్యములందాయన కొండవీడి పొగమబ్బులఘ వర్ణించినాడు. భావనా సౌందర్యమునకు పద్య రచనా చమత్కృతికి ఉదాహరణ మగు పద్యము నుట్టంకించెదను.

నా ప్రాణ ములకు మ
నీ పొగమబ్బుల
కేమి సంబంధమోయేనుగూడ
పొగమబ్బునై కొండచిగురు
కొనలపైన
బురుజులపైన కొమ్ములకుపైన
వ్రాలిపోనో మధ్య వ్రీలిపోనో
వేల
రాలిపోనో గాలి తేలిపోనో
నాయూహ చక్కనుందర పరిభ్ర
మణపై
ఈ పొగమబ్బులనే వరించె
ఎన్ని పొగమబ్బు లెటిగిలే
నేనుమున్ను
తూర్పుకనుములు విడుచు
పిట్టూర్పులద్ది
విచటి ఈ పొగమబ్బులే
మొదఁదలోని
లలితము మదియగితినే
లాచెలూర్పు

ఆంధ్ర పౌరుషమంచలి ఈయన పద్యము లంధ్రసిద్ధి నందినవి. 'గోదావరీ పాపనోదారవాఃపూర రవాఃపూర ముఖిలధారతము నాదన్నవాడు' ఈ యొక్క పొదమునందాయన దేశభక్తి వెల్లివిరిసినది.

నాజాతి పూర్వప్రథా జీవరహితమైన
శక్తివాడులయందు'జచ్చిపోయి
నా మాతృభూమి తేజోమహా
స్పృతినిబ్బ
మ్మాకత్వ తేజంబు మంటఁ
గలిప
నా మాతృభాష నానాదుష్టభాషల
బొర్థత్యమును తలపఁదరించి
నా తల్లి నేనాటి వాచారముల్
పై మెటుంగులు చూచి బ్రమసి
పోయి. నదేయని వాపోయిన ఆ పలుకందరను వర్ణించునది. ఇదిచిరుతన మునదినము.

ఒక జాతియొక్క జాతీయకవి యగుటకు జాతియమైన కవితఁజెప్పుటయు ఒక జాతి పూర్వమున్నత దశయందుండి తరువాత పతనావస్థకు వచ్చిన దనుకొనుడు. అప్పుడు తదుదరణకై పెక్కు విధముల కృషి మహోనుబావునైన వారిచే యయ్యెడుము. ఒక రాజకీయ నాయకుడు ఒక దేశభక్తుడు-ఒక ప్రవక్త-ఒక కవి వానికి బోధదాయకులగుదురు. "పోదరులారా! లంకా నడుములు బిగించుడు. ఈ మ్లేచ్ఛ దశవానుఅను తరుముడు. దేశమును మిమ్ము నుబానిస తనము నుండి విడిపించుకొనుడు" అని ఒక నాయకుడుపన్యసింపవచ్చును. దానితో ప్రజలయందు చైతన్యము కలుగును. అదే నుతవిషయములను బోధించువాడు ప్రవక్త అదియే పద్యములలో గీయములలో పెట్టవచ్చును. ఇట్లు ప్రత్యక్షముగా బోధించుటయొక పద్ధతి తద్భాతి పూర్వ శౌర్యగాథల గానము చేయుటద్వారా ప్రస్తుత కాలమునకు భావ్యశ్ర శౌర్యాదిగుణ స్ఫురణఁ గావించి సముదీపింపఁజేయుట. ఈ పద్ధతి ఉత్తమ మయ్యును కష్టమైనది పూర్వ గాథలను చెప్పుటయనగా వానిని మనమందుంచి తలిన మగు నట్లుచేసి ఆలోచించునట్లు చేయుట

'నా జాతి పూర్వ ప్రథా జీవర
హితమై
శక్తి నాడులయందు. చచ్చి
పోయి'

ఇది కవియనుకొన్నటుండి ఎల్లరమనముల నాలోచనా లీనములఁ గావించును. ఇట్లాలించునట్లు చేసి యథార్థమనిపించి తదాచరణకై ప్రయత్నింపఁజేయునది యథార్థమైన కవిత్వము ఒక జాతి పరముగానటు చెప్పుట జాతీయ కవిత్వము.-"గోదావరీ పాపనోదారనాః పూర మఖిల భారతము నాదన్నవాడు" ఆంధ్ర సామ్రాజ్య మాసేతు హిమాచలము విస్తరించిననాడని యరము ఇదే సర్వమును జ్ఞప్తికెలయించును. ఆ జాతిలోనిభావ మరము చేసికోగల వారుతేజితులగుదురు ఇది దిని పరమార్థము దీసిని కొద్దిగా వివరించవలయును. దాని కుదాహరణఁగెకొందము-నీవొకని నొకపనిని చేయుమనుము వాడు చేసిన చేయుమనుట లేకున్న లేదు. అట్లుగాక మీయమ్మ నొప్పది ఉదార హృదయురాలు. అమెకీ పని చేయుట యిష్టమని చెప్పినచో మాతృదేవియందే మాతృయు గౌరవ మున్నను, వాడా పనిని చేయును. మొదట చెప్పినది వ్యక్తి 'హెూదా' ను పట్టి యుండును. అధికారము చేసినట్లుండును. పిదచ చెప్పినది హృదయమునకు హత్తుకొనును చెప్పక చెప్పినట్లుండును. మొదటి బానియుండదు వాని పనియయినను తాను లోకువన్న భావము కొంచెము కన్పించును. కాని రెండవ దానియందు తానే మూలమన్నట్లు భాసించును ఇట్టి పరిశీలన ఆధారముగా సత్యనారాయణగారాంధ్రపశక్తి - పౌరుషములను రచించిరి. కొందర కవిత్వము తాత్కాల ప్రయోజనపరము. పరిస్థితులు మారినచో పని చేయదు సత్యనారాయణగారి కవిత సార్వకాలిక, నిత్య ప్రవహమాణ మధు స్రవంతిక.

సశేషం

శ్రీ వే. నరసింహారెడ్డి

ఒక సమీక్ష

నేటి మన నాటకాలు-సమీక్షలు

కె. యస్. కె వెంకటేశ్వర్లు

నాటకళా మతల్లి పయోధర నితలో సదా తన జీవితాన్ని గడపాలన కర్షతో వుంటాడు సాధారణంగా ప్రతినటుడు. అలాటి నటులను "ఆధారం" "ఆహారం". ఏమిటంటే స్ఫిదర్శన యోగ్యమైన నాటకాలే! అట్టి "ఆహారం" లో సరిఅయిన "విటమినులు" లేక పోయినచో కలుగు ఫలితములు మనకు తెలియనివి కావు. కాబట్టి ప్రతి నటుడు "ఇష్టి" కలిగిన నాటకాల కోసం ఎదురు చూస్తుంటాడు

అలాటి "పుష్టి" కలి రసవత్తరమైన సన్నివేశాలు కల్గియుండే నాటకాలు మనకెన్ని ఉన్నాయి? ఈ ప్రశ్నకు జవాబు "చాలా తక్కువ" అని.

దీనికి కారణాలలో మొదటిది రచయితలలో "ఉపజ్ఞ" లేకున్నప్పటి ఎంతవరకూ ఏ "హిగ్గిన్ బాదమ్స్" ఇంగ్లీషులోనో ఒక ఇంగ్లీషు పుస్తకాన్ని కొని దానిలో "కుస్తీ" పట్టి దానిని తెలుగు చేసి, తెలుగుదేశం మీదకి వదులుదామనే ధ్యాస కలిగి రచయితలు ఎక్కువవు తున్నారు. ఇది కూలా శోచనీయం. పరు ప్రభ్యాతులు కల పెద్ద రచయితలు సైతం ఈ "వాలుగాల" లోనే వయినన్నారు

అంతమాత్రం చేత "అనువాదాలు" పనికి రావని "అనుసరణలు" పనికిరావని భావపడియని అభిప్రాయముకాదు.

కొంతమంది రచయితలలో మరో గమ్మత్తయిన అభిప్రాయ మున్నట్లు తోస్తుంది. ఒకనాటకం విజయవంతమైతే మరల దాదాపు అదేకథా వస్తువుతో. అలాటి వ్యక్తిత్వాలనే అపాదిస్తూ పాత్రలను సృష్టిస్తూ నాటకాలు వ్రాస్తున్నారు. ఈ మాత్రాన్ని అనుసరించి వెలువడ్డవే "దొంగపీరడు" "లంకెల బిందెలు" నాటకాలు. అలాగే "ఈ రోజు బ్రాకెట్" "నేరస్తుడెవరు" మొదలగు నాటికలు కూడా ఏకో. కొద్ది మార్పులతో వ్రాసినవే!

చక్కటి నాటకాల్లో "వీలునామా" ఒకటి. నేటి మధ్య తరగతి కుటుంబీకునికి ప్రతి బింబమే "ధర్మారావు" పాత్ర ఈ పాత్ర ఉజ్వలమైన సృష్టి అయితేఏం? ఈ నాటకంలో "వలితి" లేకపోలేదు ధర్మారావు పాత్రను సృష్టించిన రచయిత.దాదాపు దానితో పరితూగే పాత్రలను కొన్నిటి నయినా సృష్టించటానికి యత్నించకపోవటం వెలితిగా కనపడు తుంది నాటకాని కంతకూ ఒకే పాత్రి ఉజ్వలంగా ఉంటే చాలదు. పాత్రలన్నిటనీ సమాంతరంగా సృష్టించటంలోనే వుంది 'రచయితవని' గాడితనం!

ఏమయి నప్పటికీ "వీలునామా" కథావస్తువు మాత్రం కళింప నీయమైనది.

"మాసర్జీ" నాటకం కూడా ఉదాత్తమైనదే! కాని అక్కడక్కడా అనవసరమైన సంభాషణ లుండుట చేత దాని "గాంభీర్యం" తగ్గింది. "రజనీ" "సీట్" పాత్రల సృష్టి ప్రశంసనీయమైనప్పటికీ నడచింది ఇందులో కొట్టవచ్చినట్లు కనబడే లోపం ఒకటుంది అది స్త్రీ పాత్రను సృష్టించిన విధాన. ఈ నాటకంలో అతి బలహీనమైన స్త్రీ పాత్రను సృష్టించారు రచయిత ఆ పాత్రకు విమోక్షము పాత్రిముఖ్యతలేదు పోనీ అంతమాత్రము చేత ఆస్త్రీ పాత్రలేకుండా నాటకం వెయ్యటానికి అవకాశమూ లేదు కాబట్టి తప్పని సరిగా ఆస్త్రీ పాత్ర తోటే నాటకం చేస్తే ఆస్త్రీ పాత్ర సాధించేదేమీ గోచరించదు కాబట్టి సృష్టించిన ఆ ఒక్క స్త్రీ పాత్రకు 'పుష్టి' నిస్తే ఎంతో బాగుండేది.

"దొంగపీరడు" "రాగరాగిణి" నాటకాలలో సరి అయిన సరిగు కనిపించదు. ఈ రెండు నాటకాలను పరిశీలిస్తే ఒకవిషయం గోచరిస్తుంది అది ఏమిటంటే ఎవరో ఒక ప్రత్యేకమైన నటునికోసం(ఒకవ్యక్తినిదృష్టిలో పెట్టుకొని) అతని కోసం, తన పాత్రపై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా కోరటంవల్ల (అతను ఆ పాత్రను ధరిస్తాడు కాబట్టి) వ్రాసిన నాటకాలుగా కనిపిస్తాయి. ఈ రెండు నాటకాలు చూసిన పిదపనాకు అలా అనిపించింది. శిల్పంలో విశిష్టత బొత్తిగా శూన్యం. ఉదాత్తమైన ఆదర్శం మృగ్యం.

'లంకెల బిందెలు' నాటకం కొంతవరకు పరవాలేదు కాని ప్రారంభంలో 'సోది' జాస్తి అయింది 'కాంతయ్య' మనుమడికి కథ చెప్పే సన్నివేశంలో 'బిగువును' కల్పించలేక పోవటమే దానికి కారణం ఇక్కడే ప్రేక్షకుని కి విసుగెత్తేది నాటకం ప్రారంభించిన పిదప. ఈ సన్నివేశం జరిగేంత కాలమూ ప్రేక్షకులను ఏదో విధంగా కూర్చోబెట్టుకోవలిగే పరిస్థితి చేరుకుంటే ధర్మారావు 'గాంధీ' ఉగింది. "రజనీ" "సీట్" పాత్రల సృష్టి ప్రశంసనీయమైనప్పటికీ నడచింది ఇందులో కొట్టవచ్చినట్లు కనబడే లోపం ఒకటుంది అది స్త్రీ పాత్రను సృష్టించిన విధాన. ఈ నాటకంలో అతి బలహీనమైన స్త్రీ పాత్రను సృష్టించారు రచయిత ఆ పాత్రకు విమోక్షము పాత్రిముఖ్యతలేదు పోనీ అంతమాత్రము చేత ఆస్త్రీ పాత్రలేకుండా నాటకం వెయ్యటానికి అవకాశమూ లేదు కాబట్టి తప్పని సరిగా ఆస్త్రీ పాత్ర తోటే నాటకం చేస్తే ఆస్త్రీ పాత్ర సాధించేదేమీ గోచరించదు కాబట్టి సృష్టించిన ఆ ఒక్క స్త్రీ పాత్రకు 'పుష్టి' నిస్తే ఎంతో బాగుండేది.

"దొంగపీరడు" "రాగరాగిణి" నాటకాలలో సరి అయిన సరిగు కనిపించదు. ఈ రెండు నాటకాలను పరిశీలిస్తే ఒకవిషయం గోచరిస్తుంది అది ఏమిటంటే ఎవరో ఒక ప్రత్యేకమైనవ్యక్తిన

ఈవారం గ్రహబలం

6-8-1961 మొదలు 12-8-1961 వరకు

గ హస్తిని

మీదువంలో శుక్రుడు కర్కాటకంలో రవి బుధులు సింహంలో కూడుట కన్యలో శుక్రుడు మకరంలో గురు శనులు వక్రించుతంలో శుక్రుడు వృశ్చిక మిదున కర్కాటక తులాలలో తిరుగుతుంది.

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

మీరు శక్తికి మించిన శ్రమ పడతారు ఎటువంటి సమస్యనైనా పట్టుదలతో విపరీత పరిస్థితిని ఎదుర్కొంటారు. జయంపొందే వరకు నిద్ర పట్టదు. శత్రు బాధలు ఉంటాయి కాని వాటిని తట్టుకోగలరు. డబ్బు విరివిగా ఖర్చు చేస్తారు మీ స్వంత ఖర్చులకంటే ఇతరులకు సహాయం కోసం పెట్టుకు ఖర్చు అవుతుంది ఏదో కోరికల నిమిత్తం మీ చుట్టూ మనుష్యులు చేరుతారు మీకు అది ఒక ఉత్సాహం పొగడలకు పొంగిపోయి మిమ్మల్ని మీరు మరచిపోతారు సమస్య కార్యాలలో ఉత్సాహం పెరుగుతుంది. మాట చమత్కారంలో అధికారుల సహాయం పొందుతారు ముఖ్య కార్యాలయందు పాల్గొంటారు. కుటుంబ సుఖం ఉంటుంది. విరాస్తికి సంబంధించిన లావాదేవీలలో కొదిగా నిర్మూర్థాలు వస్తాయి. కోరు వ్యవహారాలలో జయంపొందుతారు. భాషావాలు. యంత్రాలవల్ల నష్టపడతారు. వృత్తి వ్యాపారాలు హెచ్చుగా ఉండును. ఉద్యోగంలో మీ శక్తి సక్రమంగా నెరవేర్చుకుంటారు.

వృషభం

(కృత్తిక 2 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీకు ప్రతి విషయంలోనూ పట్టుదలతో వ్యవహరిస్తారు అందువల్ల కొంచెం ఆలస్యం కనపడినా విపరీతజయం పొందుతారు మీకు అప్తుల సహాయం ఉంటుంది అధికారులతో సంతోషపడతారు కోరు కన్నేరి వ్యవహారాలు అనుకూలించును అగ్రిమెంట్లు దస్తావేజులు పూర్తిచేస్తారు. విరోధి కుల కార్యాలలో పాల్గొంటారు రాబడికి మించిన ఖర్చులవుతాయి ఒకప్పుడు ఋణం కూడా చేయవలసి ఉంటుంది కుటుంబ ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు వ్యవహారాలకు డబ్బు ఖర్చు అవుతుంది కాంట్రాక్టు పనులకు కాలం కలసిరాదు. ప్రేమ లేఖన్ బేరాలు లాభదాయకంగా ఉండును. స్థిరాస్తికి సంబంధించిన పనులలో ఇతరుల సలహాల ప్రకారం నడుచుకోడం మంచిది మీ తన పరిచయాలు చేస్తారు. కుటుంబంలో విభేదాలు రాకుండా జాగ్రత్త పడండి. అప్పు దప్పుడు ఉద్రేకంగా మాటాడుతారు. వ్యవసాయపు పనులు శ్రమకు కల్గుతుంది. ఉద్యోగ వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి.

కన్య

(ఉత్తర 2 3,4. హస్త, చిత్త 1 2)

మీరు ప్రతి విషయంలోనూ పట్టుదలతో వ్యవహరిస్తారు అందువల్ల కొందరితో విరోధాలు వస్తాయి. దైవబలంతో చిక్కులు రాకుండా పనులు జరుపుకుంటారు. పనుల యందు ఎవరినీ నమ్మకుండా మీరే చేసుకుంటారు. ప్రయాణాలు చేస్తారు కొంత జాగ్రత్త అవసరం గాయాలు, ప్రమాదాలు వచ్చే సూచనలున్నవి నౌకర్ల వల్ల కొన్ని విరోధాలు వచ్చును ఆదాయం తృప్తిగా ఉంటుంది వ్యవహారాలకు ఎక్కువగా దండుగ ఖర్చులు చేస్తారు పాడిపంటలు తృప్తిగా ఉండును. శక్తికి మించిన ఒక పెద్ద ప్రయత్నం ప్రారంభించి కష్టపడతారు కాంట్రాక్టు పనులలో చేపవలసి తిరిగి చేయవలసి వస్తుంది. భార్యాపుత్రబంధువులలో ఒకరికి అనారోగ్యం చేస్తుంది. అధికారుల వల్ల నిందలు వచ్చును. చోరుల వల్ల నష్టంకలుగవచ్చు వృత్తివ్యాపారాలలో కొందరపాటు తగ్గించుకోవాలి ఉద్యోగం గౌరవంగా సాగిపోతుంది

తుల

(చిత్త 3 4 స్వాతి. విశాఖ 1 2 3)

మీరు స్వశక్తితో పనులు నిర్వహించుకొంటారు అందరూ చెప్పిన మాటలు వింటారు. కాని మీకు తోచినది చేస్తారు. మాట చమత్కారంతో అందరి మెప్పు పొందుతారు సహోదరులవంటి వారి వివాహాది శుభకార్య ప్రయత్నాలు చేస్తారు బంధువుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. డబ్బు రాబడికంటె ఖర్చులు ఎక్కువగా ఉంటాయి కుటుంబంలో అనుకోని మార్పులు వస్తాయి మీరు పైకి వస్తారని ఏర్పేవారు కొందరుంటారు. దైవబలం ఉంటుంది. సంఘంలో గౌరవం పొందుతారు. విద్యార్థులకు రచయితలకు బద్ధకం పెరిగి అశ్రద్ధ కలుంది వ్యవసాయపు పనులు తృప్తిగా సాగును. కోళికరేజి, కాంట్రాక్టు పనులకు కాలం బాగులేదు నిరాస్తికి సంబంధించిన పనులు మంద కొడిగా నడుచును 9 నుంచి మరుకుదనం కల్గుతుంది. వృత్తి వ్యాపారాలకు పెట్టుబడులు పెంచడానికి ప్రయత్నాలు చేస్తారు ఉద్యోగంలో పోత్సాహముంటుంది ఇతరుల బాధ్యతలు కూడా మీమీద పడతాయి

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ జేష్ఠ)

గృహస్థితి అనుకూలంగా ఉంది. వృత్తి విషయంలో ఉత్సాహంతో ముందుకు పోగల్గుతారు అందుకు కావలసిన సహాయ సంపత్తి లభిస్తుంది శత్రువులు మిత్రులవుతారు సంతానం వల్ల సంతోషం కల్గుతుంది. మనసులో భయాందోళనలు తొలగిపోతాయి మీ పిల్ల అనేక మంది ఉపకారాలు పొందుతారు రాజకీయాలలో మీ ప్రయత్నాలు అనుకూలించును గౌరవం పెరుగుతుంది మీమాటకు విలువ పెరుగుతుంది. దేవతాపుణ్య కార్యాలలో పాల్గొంటారు అనుకూల వార్తలు వచ్చును రెండు మూడు విధాలుగా ఆదాయం పెరిగే అవకాశాలున్నవి స్త్రీలతో కలహాలు రాకుండా చూచుకోండి. ప్రయాణాలు సాగవు. సాహిత్య రంగంలో మీ కృషి ఫలిస్తుంది వ్యవసాయపు పనులకు నౌకర్లమీద పెంచుతారు కాంట్రాక్టు పనులు మరుకుగా సాగును అధికారులను కలుసు కుంటారు వృత్తి వ్యాపారాలు లాభించును ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

గ్రహబలం కొంత వరకు అనుకూలంగా మారింది అందువల్ల మనసుకు ధైర్యం ఉత్సాహం కలుగుతుంది. పనులలో మందగతిపోయి మరుకుదనం కల్గుతుంది. మీ విరోధులు మిత్రులౌతారు. అప్పుడు సమస్యలు తీరి మీ లావాదేవీలు తృప్తిగా సాగుతాయి. స్థిరాస్తికి సంబంధించిన ప్రయత్నాలు అనుకూలించును అధికార్ల అభిమానం లభిస్తుంది రాజకీయాలలో మీ జయం సిద్ధిస్తుంది. కుటుంబ విషయాలలో కొంత కష్టం అపవాదం వివాదాలలో జయం పొందుతారు యంత్రములు సహాయములవల్ల లాభిస్తుంది. పదిమందిలో మీ ప్రతిభా విశేషాలు వికసిస్తాయి. సాంఘిక నియమాలకు పోత్సాహంగా ఉంటుంది వ్యవసాయపు పనులు కాంట్రాక్టు పనులు మరుకుగా సాగుతాయి ఖర్చులు పెరిగిపోతాయి దూర దేశం నుంచి జాబులు వచ్చును. వృత్తి వ్యాపారాలు పెంపుదల ప్రయత్నాలు చేస్తారు ఉద్యోగంలో హోదా పెరిగి అవకాశాలున్నవి

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 శ్రవణం. ధనిష్ఠ 1,2)

మీరు ఏవిషయంలోను తొందరపడి ముందుకు దూకే సమయంకాదు ఓర్పు నిదానాలతో జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది మంచికోసం చెడు ఎదురౌతుంది మీచేత పనులు చేయించుకుని మిమ్మల్ని నిందించే వ్యక్తులుంటారు. కుటుంబ పెద్దలతో అభిప్రాయ భేదాలు వచ్చును ఒక్కొక్క సమయంలో విసుగుదలతో దూర ప్రయాణం చేయాలనే ప్రయత్నాలు చేస్తారు వివాదాలు రాజీగా పరిష్కరించే ప్రయత్నాలుచేయండి. ఆదాయం పెరగక పోయినా ఖర్చులు పెరిగిపోతాయి. ఋణములు చేయవలసి వస్తుంది. కుటుంబ సర్దుబాటుకు వ్యతిరేక వాతావరణ కలుగుతుంది ఒక అవని ప్రోత్సాహంతో కొంతధైర్యం ఉత్సాహం కల్గుతుంది భాగస్తులతో విరోధాలు కల్గుము. భార్య ఆరోగ్యం బాగుండదు. వ్యవసాయపనులు తృప్తిగా సాగవు. ఇరుగు పొరుగు వారితో తగాయిదాలు వచ్చును. వృత్తి వ్యాపారాలలో క్రమపడరాదు. ఉద్యోగంలో తృప్తి ఉండదు.

కుంభం

(ధనిష్ఠ 3,4 శతభిషం పూర్వాభాద్ర 1,2,3)

కాలం కలసివస్తున్నా తొందరపడడానికి వీలులేదు. ఇతరుల సలహాలవల్ల నష్టపడతారు. సాధ్యమైనంతవరకు, కొత్త ఆలోచనలు చేయకుండా వెతిలోని పనులు చేసుకోవడం మంచిది. బాంధవ బంధువర్గం వల్ల శ్రమ. దండుగలు వచ్చును మీశక్తి సామర్థ్యాలతో డబ్బు సంపాదించినా నిలువచేయలేరు లోగడ చేసిన ఋణములను సర్దుబాట్లు చేస్తారు. స్పెక్యులేషన్ లాభించదు ఇతరులకు హామీలుండడం తగదు దైవ చింతన పెరుగుతుంది సంతానంవల్ల ఆనందం పొందుతారు. పాడి పంటలు అభివృద్ధిగా ఉండును. అధికారులను సంతోషపరచడానికి రహస్యపు ఆలోచనలు చేస్తారు. బంధువులతో ఆలోచనలు జరుపుతారు. అనుకోని ప్రయాణాలు చేస్తారు కాంట్రాక్టు పనులు మామూలుగా జరిగి పోతాయి. యంత్రాలవల్ల గాయాలు అపాయాలు కాకుండా చూచుకోండి. వృత్తి వ్యాపారాలు మార్పులుండవు. ఉద్యోగంలో అతృప్తి ఏర్పడుతుంది

మీనం

(పూర్వా భాద్ర 4. ఉత్తరాభాద్ర, రేవతి)

మీ ఉత్సాహానికి ఎవరో ఒకరు భంగం కలుగచేసే ప్రయత్నాలు చేస్తారు. దైవకృపవల్ల మీకు ఏలోటు రాదు. అదాయం పెంచే ప్రయత్నాలుచేస్తారు పెటుబడులు పెంచుతారు గవర్నమెంటుకు సంబంధించిన పనులు విగ్రిహాలలో విరోధం వచ్చును. దానిని మధ్యవర్తి సహాయంతో సరుబాటు చేసుకుంటారు భాగస్తులతోను పాలివారితోను స్పర్థలు రాగల మాటవస్తున్నవి కుటుంబ ఆరోగ్యాలు బాగుండవు విద్యార్థులకు రిపెర్చి చేసేవారికి అనుకూలంగా ఉంటుంది స్థిరాస్తిలో లావాదేవీలు అనుకూలించును అగ్రిమెంట్లు పూర్తి అవుతాయి. కార్యాలలో పాల్గొంటారు వాహనసుఖం పొందుతారు బంధువులతో ఎక్కువగా ఉంటుంది వాహనసుఖం పొందుతారు సంతాన పాపకలుగు అవకాశాలున్నవి కాంట్రాక్టు పనులు మరుకుగా సాగును పాడిపంటలు, పశువృద్ధి తృప్తిగా ఉండును. శుభవార్తలు వస్తాయి వృత్తి వ్యాపారాలు లాభకరంగా ఉండును ఉద్యోగంలో అభివృద్ధి కనపడుతుంది

మీ ప్రశ్నకు జవాబు

వ. మురళి (సంగారెడ్డి) మీకు ఇంకా మూడు సంవత్సరములు చదువున్నది. 20 వ యేట నుంచి ఉద్యోగం దొరుకుతుంది

హ. వెం. ఉ. (కొత్తగూడెం) మీకు 17 వ సంవత్సరములో వివాహమగును.

హ. శోభ (కొత్తగూడెం) మీరు కృషి చేస్తే సంగీత, సినిమా కళయందు వృద్ధికి రాగలరు.

వె. హ. సీ. శర్మ (గుంటూరు) జాతకమునందు ఒకే వివాహము నూహించుచున్నది. వివాహ విషయములో ఒకటిచెడి ఇంకొకటి స్థిరపడు అవకాశములున్నవి.

పా. వెం. నూ. రావు (అరండల్ పేట) మీరు 32 సంవత్సరంలో స్వతంత్రజీవితము ప్రారంభప్రయత్నధనార్జనచేయగలరు. మీకులంలో మీకులంలో గొప్పపేరు సంపాదించెదరు. విప్పుహ అవసరము లేదు.

మి. రా. గో. రావు (మలకపేట) మీరుతద్యోగము చేస్తూ పై విద్య అభ్యసిస్తారు. మీరు గవర్నమెంటుకు సంబంధించిన టెక్నికల్ డిపార్టుమెంటులు లాభించును. బంధువులలో వివాహం అరుమాసాలలో జరుగును.

ఎం. పే. రావు (విలాసగర్) పోయిన ధనము తిరిగి కొంత శ్రమతో అలస్యముగా లభించును

పి. హేచ్ విఠల్ (విలాసాగర్) ప్రస్తుత ఉద్యోగము స్థిరపడును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుటినస్థలము పేరు.... ....
సమయము ....
పుటిన తేది ....
విలాసము ....

సోవియట్ రష్యాలో జాతీయైకత సాధించిన విధం

సోవియట్ రిపబ్లిక్ తొలి శాసనాలలో "రష్యా జాతుల హక్కుల ప్రకటన" ఒకటి ప్రథమంగా ప్రపంచంలో అన్ని జాతుల స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లడించి, జాతుల మధ్య స్నేహాన్ని పెంపొందించి, సోవియట్ రాజ్య విధానానికి పునాది వేసినదే ఇది.

ఒకనాటి జాతుల జైలు

రష్యన్ సామ్రాజ్యంలో ప్రజల జీవితం కష్టంగా వుండేది కాని రష్యనేతర జాతుల జీవితం మరీ దుర్భరంగా వుండేది అల్పసంఖ్యాక జాతులు రెండు విధాల బాధలు పడారు ఒకవైపు వారు "వారి వ్యజాతీయులైన భూస్వాములు దనికులచే అణగద్రొక్కబడారు. రెండవవైపు జారిమ ఉద్యోగస్థులు రష్యన్ బూర్జువాలువారిని బాధించారు జారిస్టు రావరికపు పలవిధాన ఫలితంగా దేశపు సరిహద్దు భాగాల్లో వున్న ప్రజలు అర్థికంగాను సాంస్కృతికంగానూ రష్యా నిర్ధ భాగాల ప్రజలకంటె వెనకబడి వుండేవారు. చాల చిన్నజాతులు బిడగింపల్ల అమ్ము లపల్ల నశించిపోతాయనిపించేది. అందుచేతనే జారిసురష్యా "జాతులకు బందిఖానా" అని పిలువబడేది.

దోపిడీదారుల పరిపాలనను అరికట్టి కార్మికరాజ్యాన్ని స్థాపించి అక్టోబరు సోవిలిస్టు మహావిప్లవం వివిధజాతుల కష్టాలను అంతమొందించి అన్నిజాతులకు సమానత్వం కలించింది

అక్టోబరు విప్లవం ప్రకటించిన జాతుల సమానత్వము సోవియట్ జాతుల సమాఖ్యను ఏర్పాటుచేయడంలో మారదర్శకసూత్రంగా పరిగణింపబడ్డది పూర్వపు జారిస్టు రష్యా క్రింద నున్న జాతులన్ని ఇష్టపూర్వకంగా కలిసి అనేకజాతుల సమాఖ్యగా ఏర్పడ్డది "జాతుల బలవంతపు కలయిక విశ్వాసము సౌభ్రాతృత్వం వారి స్వేచ్ఛాపూర్వక ఇష్టముమీద ఏర్పడ్డది మాకు కావాలి" అని లెనిన్ వ్రాశారు

కె. సజ్జనోవ్

పాలితులు పాలకులు అనే భేదం లేకుండా రష్యా ఏ అధిక్యతలేకుండా ఇతరజాతులతోపాటు సమాన భాగస్వామిగా వుండగల సమాఖ్యను ఏర్పాటుచేయాలని లెనిన్ పథకం

15 సోవియట్ సోవిలిస్టు రిపబ్లిక్కులు - ఏటి లో కొన్నింటిలో స్వయంపాలిత ప్రాంతాలు జాతీయ ప్రాంతాలకే అంతర్విభాగాలున్నాయి కలిసి తమూలసూత్రాలు ఆధారంగా సోవియట్ సమాఖ్య ఏర్పడింది మొత్తం 19స్వయంపాలిత రిపబ్లిక్కులు 9 స్వయం పాలిత ప్రాంతాలు 10 జాతీయప్రాంతాలు ఇందులో వున్నవి!

రాజకీయసమానత్వం చాలదు

జాతీయసమస్య పూర్తి పరిష్కారానికి రాజకీయ సమానత్వ మొక్కటే సరిపోదు కనుక అన్ని జాతులకు రాజకీయ వ్యాయ సమానత్వాన్ని సమకూర్చి సోవియట్ ప్రభుత్వం గతంలోని పీడిత ప్రజల కష్టాలని తొలగించడానికి అర్థికంగాను సాంస్కృతికంగాను నిజమైన సమానత్వాన్ని సాధించడంపై తన ప్రయత్నాలన్నీ కేంద్రీకరించింది

సామ్యవాద నిర్మాణకాలంలో చెప్పుకోతగినంత కొద్దిపాలంలో ఈ పని సాధించవలగడ్డది 1936 సంవత్సరానికల్లా అనగా సోవియట్ దేశం క్రొత్త రాజ్యాంగరచట్టం ఆమోదించిన సంవత్సరం ఈ రిపబ్లికులు రాజకీయ సమానత్వమేగాక పారిశ్రామికంగా భౌతికపరమైన యాంత్రిక — వ్యవసాయక పరమైన పరిపక్వత కల్గివుండాలి సామ్యవిధానం నూటికి నూరుపాళ్ళు అన్ని రాష్ట్రాలలో ప్రజలు అభివృద్ధి చెందుతున్న శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి ఉన్నవని ప్రజలు చెప్పుకొనగల స్థితికి వచ్చారు

సోవియట్ దేశంలోని వివిధ జాతులుతమమాతృభాషలోనే విజ్ఞానాన్ని రూపొందించుకోడానికి కలిసికట్టుగా పని చేశాయి తమ అర్థిక, సాంస్కృతిక వ్యవస్థలను పెంపొందించుకోడానికి పరస్పర సహాయం చేసుకున్నారు. కజక్ బాష్ డాన్స్ బాష్ల గని పారిశ్రామికులు-కజక్ కిర్గిజ్, ఉజ్బెక్ ప్రాంతాలలోని బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి సాయపడ్డారు. జవళి పరిశ్రమ నభివృద్ధి పరచుటలో మాస్కో ఇవనోవో జవళి పారిశ్రామికులువారి ఉజ్బెక్, జార్జియన్, తాజిక్ సోదరులకు సాయంచేశారు. మధ్య ఆసియా ట్రాన్స్ కాకసస్‌లోని ఇనుము ఉక్కు మిల్లుల నిర్మాణానికి యారల్స్, యూక్రెయిన్‌లలోని ఇనుము, ఉక్కు పనివారు సాయపడ్డారు. జాతీయ ఆర్థిక పరిస్థితిని బాగుచేయడంలోను, అర్హత గల సిబ్బందికి శిక్షణ నివ్వడంలోను, నిరక్షరాస్యత నిర్మూలించడంలోను, ప్రతిదానిలోను ఆ ప్రజల స్నేహము పక్కాణింపు తగినంతగా ఫలించింది.

చెరపరాని స్నేహము

జర్మన్ ఫాసిస్టుల దురాక్రమణకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధ సమయంలో సోవియట్ ప్రజల మధ్య గల స్నేహబలము స్పష్టంగా వ్యక్తమైంది. హిట్లరు, అతని తాబేదారులు సోవియట్ యూనియన్‌లో వివిధ జాతుల మధ్య విభేదాలు సృష్టించి, ఒకరిపై మరొకరు కాలు దువ్వేట్లు చేయాలని ప్రయత్నించారు. సోవియట్ యూనియన్‌పై ఈ దోపిడి దొంగలదాడి జరిగిన తొలి రోజులలోనే వాళ్ళు ఎంత తప్పుగా ఊహించుకున్నారో వారికి అర్థమైంది సోవియట్ దేశంలోని జాతుల స్నేహం ప్రభుత్వానికి ఇంకా బాల సన్నిహితంగా పట్టి సామ్యవాదంలో పని సాధించిన విజయాలను రక్షించుకోడానికి ఒక్కటిగా యుద్ధం చేశారు.

హిట్లర్, జర్మనీ దాని ఉపగ్రహాలు తుడిచిపెట్టుకు పోవడంతో సోవియట్ జాతులమధ్య ఐకమత్యం బాల ముఖ మైనదన్న సోవియట్ ప్రజల విశ్వాసం నిరంత బలపడింది నిజంగా యూక్రెయిన్ బెలో రష్యన్ మోల్డేవియన్ లిథువేనియన్, యస్టోనియన్ లిటిష్ కిరిలియన్ లేక ఇంకెవరయినా కాని కేవలం తన ఒక్కరి బలంమీదనే ఆధారపడివుండి పాసిస్టు దురాక్రమణను వంటరిగా ఎదిరించకలిగేదా? ఎదిరించలేదని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఈ కారణం చేత సోవియట్ ప్రజలు శక్తివంతమైన సోవియట్ సామ్రాజ్య రిపబ్లిక్కుల కూటమిగా ఏర్పడి అతంతలమైన నైతికతో అన్ని పరీక్షలకు తట్టుకొని అడంకుల నధిగమించి క్రూరుడు నమ్మకద్రోహి బలవంతుడైన శత్రువును తుదముట్టించారు.

యుద్ధానంతరం సోవియట్ ప్రజలు తమ శక్తియుక్తులను కృషిని సమన్వయపరచి, శత్రువు నశింపజేసిన జాతీయ ఆర్థిక వ్యవస్థను కొద్ది వ్యవధిలోనే పునరుద్ధరించుకున్నారు సోవియట్ ప్రజల మనస్తత్వపలితాలు ప్రతిబోట ప్రత్యక్షంగా కన్పిస్తున్నాయి. అర్థిక ప్రణాళిక నిర్ణీత సమయానికంటె ముందే సాధించగలటంలోను రిపబ్లిక్కులన్నింటి అర్థిక సాంస్కృతిక అభివృద్ధిలోను ఈ విషయాలు స్పష్టమౌతున్నాయి

ఘన విజయాలు

ఈనాడు ప్రపంచంలో సోవియట్ దేశమొక ప్రముఖ పారిశ్రామికశక్తిగా వున్నదంటే ప్రపంచంలోకెల్లా తమ విద్యావిధానం అత్యుత్తమమైనదని సోవియట్ ప్రజలు గర్వంతో చెప్పకొనగలిగారంటే సోవియట్ శాస్త్రవిజ్ఞానం సాధించిన విజయాలను మానవాళి ప్రశంసిస్తున్నదంటే ఒక్క విషయం ఘంటాపథంగా చెప్పగలం అది ఈ విజయాలు సోవియట్ ప్రజల ప్రేమ సౌభ్రాతృత్వాలు లేకుండా సాధ్యమయే విషయం కాదు. ప్రస్తుతసోవియట్ జాతి విప్లవదైనా, పెద్దదైనా ఈవిజయాలకు సాయపడేది. మధ్య ఆసియా రిపబ్లిక్కుల విషయం చూడాం. 1913 నుంచి 1960 వరకు వారి భారీ పరిశ్రమల ఉత్పత్తి 60 రెట్లకు పైగా పెరిగింది. గతంలో బాలా వెనుకబడివున్న కజక్‌స్తాన్‌లో తలసరి పారిశ్రామిక ఉత్పత్తి అరికంగా బాగా అభివృద్ధి పొందిన ఇటలీతో సమానంగా వుంది; దాని విద్యుదుత్పత్తి ఇటలీకంటె కూడా ఎక్కువ. జార్ప్రభుత్వం క్రింద వామరూపాలు లేకుండా పోతాయని భయపడిన చిన్న జాతులు ఇంతకంటె కూడా చెప్పకో తగిన అభివృద్ధిని పొందాయి కొమి వ్యయం పాలిత రిపబ్లిక్కులో ఈ కాలంలో భారీ పరిశ్రమల ఉత్పత్తి 109 రెట్లు పెరిగింది. బాష్కీర్ స్వయం పాలిత రిపబ్లిక్కులో అది 168 రెట్లు పెరిగింది

వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో సోవియట్ రిపబ్లిక్కులు సాధించిన విజయాలు ప్రత్యేకంగా చెప్పకో తగ్గవి విప్లవానికి ముందు కజక్‌లు, తాజిక్‌లు, ఉజ్బెక్కులు టర్కు మానులలో చదువుకున్న వాళ్ళు చాలా తక్కువ. ఈనాడు ఈ జాతుల ప్రజలు నూటికి నూరు పాళ్ళు చదువుకున్న వాళ్ళనటమే కాకుండా, వివిధశాస్త్ర వైజ్ఞానిక రంగాలలో ప్రముఖ శాస్త్రవేత్తలు, మేధావులు వున్నారు

అంతకుముందు లిపిలేని 40 కి పైగా భాషలు సోవియట్ పాలనలో లిపి నేర్పాటు చేసుకున్నాయి. ప్రతి యూనియన్ రిపబ్లిక్కులోను అనేక విద్యాసంస్థలు, సెన్సు అకాడమీలు సైన్సు పరిశోధన శాలలు అనేకం వున్నాయి

నేషనల్ రబ్బరు మాన్యుఫాక్చరింగ్ కంపెనీవారి శాఖ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో గత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాజ్‌మహల్ హోటల్‌లో జరిగిన విందు సభలో పేట్రుమానేజర్ శ్రీ టి. బి. బంకేశ్వర్ మాట్లాడుతూన్న దృశ్యం

చిత్రభూమి

ఫిలిం సెన్సారుపై రచయితల సంఘం నివేదిక

ఇటీవల కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ బొంబాయి వచ్చినప్పుడు ఫిలిం రచయితల సంఘం వారు ఆయనను కలుసుకొని ఒక నివేదిక సమర్పించారు. జాతీయ, సోషలిస్టు సిద్ధాంతాలకు సంబంధించిన పాటల మీద మరుకూడా సెన్సారు సంఘం వారు కతిరింపు చేస్తున్నారని వీరు నివేదించారు. దానిపై ఇలాంటి కతిరింపులు జరిగిన పాటల జాబితా నొకదానిని తన కిస్తమని అడిగారట తనకింత వరకూ ఆ విషయమే తెలియదని కూడా ఆయన అన్నారు సెన్సారు బోర్డు వారికి కూడా ఇలాంటి పాటలను పరిశీలించడంలో జాగ్రత్త వహించాలని చెప్పినట్లు కూడా తెలుసున్నది

ఫిలిం నిర్మాతల తరపున శ్రీ బిమల్‌రాయ్ శ్రీ బి ఆర్ చోప్రా కేస్కార్‌ను కలుసుకొన్నారు కతిరింపులను 7 తరగతులుగా విభజించినట్లు వీరు మంత్రికి వివరించారు

భౌతిక సౌందర్యం స్త్రీత్వం, కళా వైదుష్యం సంభాషణలు పాటలు పబ్లిసిటీ మొదలైన వాటిలో యీ కతిరింపులు జరుగుతున్నాయన్నారు.

వీటి నన్నిటిని పరిశీలించే మరు పట సమావేశంలో తన అభిప్రాయం చెపుతానన్నారు ఫిలిం పరిశ్రమకు చెందినవారు ఇదరయినా సెన్సారు కమిటీలో ఉండాలనికూడా వీరు కోరారు. దేశీయ ఫిలింలకు విదేశాల ఫిలింలకు వివక్షత చూపకూడదన్నారు భారతీయ ఫిలింపట్ల పేక్షాదరణలు కలవారే ఎన్నికయినింగ్ కమిటీలో ఉండాలన్నారు

భాష సాహిత్యం ఫిలిం డ్రామా, జానపద సాహిత్యం చరిత్రం మొదలైనవాటిలో ప్రసిద్ధిస్థానం అర్హత మించిన రచయితలనే సెన్సారు బోర్డులో నియమించాలని రచయితల సంఘంవారు సూచించారు.

డాక్టర్ కేస్కార్ యీ విషయాలు సన్నిహిత శ్రద్ధతో పరిశీలిస్తానన్నారు.

ప్రస్తుత దశలో ఉన్నప్పటి పాటలను సెన్సారుచేసి, నిర్మాతలకు తెలియ చేయాలనీ, దీనివల్ల ఆర్థికంగా కలిసివస్తుందనికూడా రచయితల సంఘం విజప్తి చేశారు.

హిందీ 'భార్యాభర్తలు'లో జమున

తెలుగు తమిళ, కన్నడ చిత్రాలలో ప్రసిద్ధిగాంచిన కుమారి జమున హిందీలో కూడ నటించబోతున్నది. భోజ్ బహెన్ సమరాల్ శారద మొదలైన ఉత్తమ చిత్రాలు నిర్మించిన దర్శకుడు నిర్మాత శ్రీ వి. యల్. ప్రసాద్ "భార్యభర్తలు" చిత్రాన్ని హిందీలో నిర్మించబోతున్నారు

కుమారి జమున యీ చిత్రంలో నటించనున్నది. ఈమె మరో కొన్ని హిందీ చిత్రాలలో కూడా నటిస్తుంది.

మంజల్ కుంకుమం

"మంజల్ కుంకుమం" అనే మధురం పిక్చర్స్‌వారి రెండవ చిత్రంలో కిశాజి గజకేసరి పాత్రి నటించనున్నారు. శంకర్ యీ చిత్రానికి దర్శకుడు

ప్రభాత్ ఫిలింస్‌కు పరదలవల్ల నష్టం

పూనా వరదలవల్ల ప్రభాత్ ఫిలిం కంపెనికి అపారనష్టం వాటిల్లింది. హిందీ మరాఠీలలో వారు నిర్మించిన చిత్రాల ప్రింటులకు యీ నష్టం కలిగింది మొత్తం 80 ప్రింటులు దెబ్బతిన్నాయి నష్టం సుమారు 150 వేలుంటుంది. మాయా మచ్ఛీంద్ర, అమృత్ మంథన్, ధర్మాత్మ, తుంబ, దునియా నమానె, అద్మ, మానాన్, పెజారి పడోసి, మాజాముల్లా, శాంతతుకారాం శాంతనక్కు, తుండ్రపేవ, రామశాస్త్రి, గోకుల్, గోపాలకృష్ణ, శాంతజ్ఞానేశ్వర్, అమర్‌జ్యోతి మొదలైన చిత్రాల ప్రింటులన్నీ పాడైపోయాయి.

ప్రస్తుతం యీ కంపెనీ యజమానులైన కేస్కార్ ఫిలిం ఎక్స్ఛేంజ్‌వారు వీటిని పరిశీలించి వరకు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

వీటిలో ఒక్క ప్రింటును మళ్ళీ తీసుకోవాలంటే నిర్మాతల నుంచి విదారాలకే కాకుండా, ఎక్స్ఛేంజ్ నుంచికూడా ఎంతో ధనం వెచ్చించవలసి ఉంటుంది ఈ ప్రింటులు నెగటికలు మా త్రం సురక్షితంగా ఉన్నాయి.

నేటిమన నాటకాలు-నాటికలు

(8వ పేజీ తరువాయి)

"పెళ్ళిచేసుకొని చూడు" అనే నాటికలో అన్ని స్త్రీపాత్రలే! నూతన శిల్పం ఇందులోని విశిష్టత వక్రత్వం సంభాషణలలో క్లుప్తత ఈ నాటిక ప్రత్యేకత.

ఏది ఏమైనప్పటికీ అంటే కొన్ని లోపాలున్నప్పటికీ నేటి నాటక రచయితలలో, త్రియతులు, పులుగుండ్ల రామకృష్ణయ్య, డి. వి. నరసరాజు, బెల్లంకొండ రామదాసు, కొత్తపాటి గంగాధరరావు, భమిడిపాటి రాధాకృష్ణ, నూకల నారాయణరావు ఇనుకపల్లి దక్షిణామూర్తి సోమంచి యజ్ఞన్నశాస్త్రి మొదలగువారు నవ్య పంథాలో, వ్యంగ్యనియంగా కృషి చేస్తున్నారు

వీరే కాక సమర్థులైనవారు ఇంకా ఎందరో (నాకు తెలియనివారు) ఉండవచ్చు. సహృదయులైన వారు పన్ను మన్నింతురు గాక.

ఇప్పటివరకూ కొన్ని నాటకాలను నాటికలనూ పరిశీలించాం ఇవిగాక ఇంకా చాలా వున్నాయి, వాటిని మరొకసారి పరిశీలిదాం.

ఈ క్రింది అంశాలను దృష్టిలో పెట్టుకొని నాటకరచన చేస్తే బాగుంటుందని నా అభిప్రాయము.

1 కేవలం ఒక్క పాత్రని ఆకర్షనీయంగా చేయటానికి ప్రయత్నించకూడదు.

2. రాజకీయాలను చొప్పించి, కథా వస్తువును కలుషితం చేయ యత్నించరాదు.

3 వాస్తవికతకు వ్యతిరేకమైన పాత్రలను సృష్టించి ప్రయోజనం లేదు.

4. అనవసరమైన పాత్రలను ప్రవేశపెట్టరాదు

5. సంభాషణలలో క్లుప్తతముఖ్యం అంటే "అనవసరమైన యాక్షన్ మాట్లు" డైలాగులు అనవసరం.

6. సందులిక్కితే పాత్రలచేత ఉపన్యాసాలు ఇప్పించే ధోరణులు మానాలి.

7. ఒక అదర్శాన్ని అందించలేనప్పుడు నాటకం వ్రాయటం మానుకుంటే అందరికీ 'ఆరోగ్యకరం.

8. విజ్ఞానశాస్త్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, నాటకాలు వ్రాస్తేనుంచిది.

9 సంఘంలో దివ్యంగా జీవించడానికి అనువుగావుండే సూచనలను పాత్రలద్వారా అందిచే ప్రయత్నం చేస్తే ప్రజలుసన్నులలో అవిహత్తు కొని వారి భావి జీవితాలను సక్రమ పథంలో నడుపుకోగలుతారు.

నేటి నాటకరచయిత లంతా ఈ నా సూ

కౌలుదారీ చట్టం చెల్లుబడి బిల్లు

విధానపరిషత్ ఆమోదం

—:(o):—

హైదరాబాద్, ఆగస్టు 5

క్లుప్తంగా చర్చ జరిపిన అనంతరం విధాన పరిషత్తు నేడు 1950 సంవత్సరపు (తెలంగాణా ప్రాంత) కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టాన్ని చెలుబడి చేయటానికి ఉద్దేశించిన బిల్లును ఆమోదించినది.

విధానసభ ఇదివరకే ఆమోదించిన ఈ బిల్లు ఈ సంవత్సరారంభంలో గవర్నర్ జారీచేసిన అసాధారణ శాసనానికి బదులుగా అమలులోకి వస్తుంది. కొన్ని సాంకేతిక కారణాలపై ఆ చట్టం చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయించటంతో గవర్నర్ ఆ చట్టాన్ని చెలుబడిచేస్తూ ఒక అసాధారణ శాసనాన్ని జారీ చేశారు

ఆ చట్టం చెలనేరదని హైకోర్టు విరయించిన తర్వాత కౌలుదార్లను బేదఖలు చేయటానికి ప్రయత్నాలు జరిగాయేని అయినప్పటికి ప్రభుత్వం ఎవరినీ బేదఖలు చేయనివ్వలేదని ఉపముఖ్య మంత్రి శ్రీ కె.వి రంగారెడ్డి అన్నారు. అయినప్పటికి ఎక్కడైనా ఎవరినైనా బేదఖలు చేయటం జరిగి ఉన్నట్టయితే తిరిగి వారికి ఆ భూములను స్వాధీనం చేయటంలో ఇబ్బందేమీ ఉండదని ఆయన అన్నారు.

మరో బిల్లుకు ఆమోదం

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీలు రైతులకు రక్షణను 1961 అక్టోబర్ 7 వ తేదీ నుంచి మరి రెండేళ్ళపాటు పొడిగిస్తున్న మరో బిల్లును కూడా విధాన పరిషత్ క్లుప్త చర్చ అనంతరం ఆమోదించినది. ఎస్టేటు రైత్వారీలుగా మార్చిడి చట్టం ప్రకారం నోటిపై చేసిన మొత్తం 458 ఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసి ఉన్నందున ఈ శాసనం అవసరమైనదని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అన్నారు.

హరిజనులకు సహకార సంఘాలు

శాసన సభలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, ఆగస్టు 5

హరిజన సభ్యులకోసం ప్రత్యేకంగా 978 సహకార సంఘాలు వివిధ రకమైనవి ఉన్నాయనీ, అయితే ప్రత్యేకంగా వారికోసం సహకార మార్కెటింగ్ సొసైటికాని, బ్యాంకులు కాని లేవనీ సహకార శాఖా మంత్రి శ్రీ కె. చంద్రమౌళి శ్రీ వేమయ్య ప్రశ్నకు సమాధానమిచ్చారు.

వేరొక ప్రశ్నకు శ్రీ వి. రంగారెడ్డి సమాధానమిస్తూ మరో 26 పూర్వ విస్తరణ కేంద్రాలను గురించి తగిన తరుణంలో పరిశీలిస్తామన్నారు.

కోళ్ల పెంపకం

ప్రభుత్వ యాజమాన్యంలో 17 కోళ్ళ పెంపకం కేంద్రాలు, ఒక కోళ్ళ పరిశోధనకేంద్రం ఉన్నాయి. వ్యష్టి యాజమాన్యంలో 70 కోళ్ళ పెంపకం కేంద్రాలున్నాయి. ప్రభుత్వ యాజమాన్యాన నిర్వహించబడుతున్న కోళ్ళపెంపకం కేంద్రాలకు రు. 8,40,277 లు 1959-60 లోను, రు 8,42 694 లు 1960-61 లోను కేటాయించారు అని స్థానిక స్వపరిపాలన, పశుపోషణ శాఖా మంత్రి శ్రీ యం. నరసింగరావు శ్రీ వేమయ్య ప్రశ్నకు సమాధానమిచ్చారు.

1959-60 లో ప్రభుత్వ క్షేత్రాల క్రింద రు. 2 65 028 లు, 1960-61 లో రు. 5 17 873 లు వెచ్చించారని 49 వ్యష్టిగా కోళ్ళ పెంచే వారికి రు. 4900 విరాళంగా ఇచ్చారని అన్నారు.

మైకా కార్మికులకు సిలికాసిస్వ్యాధి

హైదరాబాదు, ఆగస్టు 5

1960 ఆరంభంనుంచి 1961 ఫిబ్రవరి ఆఖరునాటికి 17 గురు మైకాకార్మికులు సిలికాసిస్వ్యాధికి లోనైనట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో కార్మికమంత్రి శ్రీరామచంద్రారెడ్డి నేడు తెల్పారు. వ్యాధిగ్రస్తులైన కార్మికులు రు 500 నుంచి రు 2000 వరకు నష్ట పరిహారం కోరారనీ, యీ మొత్తం చాలాయెక్కువ అని యజమానులు అనటమేగాక, కార్మికులు దాఖలుచేసిన డాకరు సరిఫికెట నిజాయతిని ప్రశ్నిస్తున్నారనీ. తెల్పారు. దానిపై యీ కేసులను నెల్లూరులోని వైద్యసంఘ అభిప్రాయంకోసం ఎదురు చూస్తున్నట్లు వారుతెల్పారు.

నిజామాబాదులో నాలుగు స్థానాలకు పోటీ

కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 5

నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ సమావేశం శ్రీ సీతారామరెడ్డి అధ్యక్షతన ఈనెల 2, 3 తేదీలలో ఇక్కడ జరిగినది. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు సమావేశంలో పాల్గొన్నారు.

గత సమావేశానంతరం పార్టీ కొనసాగించిన వివిధ కార్యకలాపాల నివేదికను జిల్లాకార్యదర్శి శ్రీ సుంకర వెంకటరామయ్య చదివారు. విజయవాడలో జరిగిన కమ్యూనిస్టు మహాసభలో. రాజమండ్రిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీమహాసభలో చర్చకువచ్చిన రాజకీయ తీర్మానాలను శ్రీ వై. వి. కృష్ణారావు వివరించారు,

వచ్చే సాధారణ ఎన్నికలదృష్ట్యా ఈ జిల్లాలో పార్టీ పరిస్థితినిపరిశీలించి నాలుగు నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులను పోటీకిపెట్టాలని తక్కిన నియోజకవర్గాలలో అభ్యుదయవాదులను బలపరచాలని సమావేశం నిర్ణయించినది. ఇతరఅభ్యర్థులతో సంప్రదింపులు జరపటానికి, ఎన్నికల ఏర్పాట్లు చేయటానికి శ్రీయుతులు సుంకర వెంకటరామయ్య, జి. నరసారెడ్డి, వెంకటేశ్వరరావులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఎంతో కష్టపడి భూములను సాగులోకి తెచ్చుకొన్న పేదరైతులకు జారీ చేసిన బేదఖలీ నోటీసులను ఉపసంహరించుకోవాలని, ఐదేళ్లపాటు భూమి సాగుచేసుకుంటున్న వారికి పట్టాలు ఇప్పించాలని, వారికి విధించిన జరిమానాలను రద్దుచేయాలని కోరుతూ సమావేశం ఒకతీర్మానం ఆమోదించినది.

ఆర్మూరు పంచాయతీ సమితి భవనం

నిజామాబాద్, ఆగస్టు 5

ఆర్మూరు పంచాయతీ సమితి కార్యాలయ భవనానికి ఆగస్టు 7 వ తేదీనాడు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు విధ్యానిపరిషత్తుసభ్యులు నిజామాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులైన శ్రీ చేటుపల్లి హనుమంత రెడ్డి అధ్యక్షత వహిస్తారు.



ప్రధానమంత్రి జాతీయ సహాయనిధికి లయన్స్‌క్లబ్ వారు సేకరించి రు. 5001 విరాళాన్ని క్లబ్ అధ్యక్షుడు శ్రీ నాసిరుద్దీన్ అహమద్ రాజభవన్‌లో గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్‌కు సమర్పించినప్పటి దృశ్యం

విధానపరిషత్తు ప్రశ్నోత్తరాలు :

వేతనాలసంఘం స్కేళ్ల అమలు వల్ల అదనపు వ్యయం

ఎస్.ఎస్.ఎల్.సి. రిజిస్ట్రర్లకొరత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 5

వేతనాల కమిటి సిఫార్సులను అమలు పరచటంవల్ల 1959-60 1960-61 సంవత్సరాలలో ప్రభుత్వానికి రు. 436-91 లక్షల అదనపు ఖర్చు ఏర్పడినదని విధాన పరిషత్తులో ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డినేడు చెప్పారు.

1959-60లో వ్యయం రు 116.40 లక్షలు 1958.59 తాలూకు బకాయి మొత్తం కూడా ఇందులో చేరినది 1960-61 లో వ్యయం రు 320-51 లక్షలు దీనిలో ఆంధ్రప్రాంతంలోని ఎలిమెంటరీ పాఠశాలలకు ఇచ్చిన విరాళాలు చేర్చలేదు.

శ్రీ వి. పి. రామచారి ప్రశ్నకు సమాధానమిస్తున్న ఆర్థికమంత్రి ఈ పై మొత్తంలో కొన్నిరకాల గెజిటెడ్ అధికారుల వేతనాల సవరణవల్ల ఏర్పడ్డ ఖర్చు చేర్చబడలేదని, వారి వేతనాల నిర్ణయం అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో జరుగుతున్నదని ఆయన అన్నారు.

కొత్తస్కేళ్ళను కోరుకొన్న తెలంగాణా ఉపాధ్యాయులలో చాలామంది వేతనాల నిర్ణయం ఇదివరకే పూర్తయిందని, వారు బహుశా బకాయిలను పొందుతుండవచ్చుననికూడా ఆయన అన్నారు

ఎస్. ఎస్. ఎల్. సి. రిజిస్ట్రర్ల కొరత

ఎస్. ఎస్ ఎల్. సి. రిజిస్ట్రర్లకు ఉపయోగించే క్యాలికోగుడ్డ దొరకనందున ముద్రణాశాఖ డైరెక్టరు ఆ రిజిస్ట్రర్లను సమయానికి సరఫరాచేయలేకపోయినందువల్ల 1960 మార్చిలో ఎస్ ఎస్ ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైన 1265 మంది అభ్యర్థులకు ఎస్. ఎస్. ఎల్. సి. రిజిస్ట్రర్లు లభ్యం కాలేదని విద్యామంత్రి తరఫున ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శ్రీ పి శ్రీరామమూర్తికి సమాధానమిచ్చారు.

పైచదువుకు అర్హులైన అభ్యర్థులందరికీ అర్హతా సర్టిఫికెట్‌తోపాటు మార్కుల సర్టిఫైడ్ జాబితా ఉచితంగా అందజేసినట్టు మంత్రి వెల్లడించారు.

సింగరేణి అధికారుల గ్రాట్యుటీకి గరిష్ఠపరిమితి

సింగరేణి గనుల ఉద్యోగులకు లభించే గ్రాట్యూటికి గరిష్ఠ ప్రమాణం ఏది నిరయించబడదని విధాన పరిషత్తులో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు చెప్పారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు లభించే విధంగానే సింగరేణి గనులకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు కార్మికులకు కూడా గ్రాట్యుటీ లభిస్తుందని ఆయన అన్నారు.

శ్రీ బి గంగారాం ప్రశ్నకు సమాధానమిస్తున్న మంత్రి నెలకు రు. 500 బేసిక్ వేతనం తెచ్చుకుంటున్న ఉద్యోగులకు లభించే గ్రాట్యుటికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే ప్రసక్తి లేదని అన్నారు.

పార్లమెంటు కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

సోమవారంనాడు ప్రారంభం కానున్న లోకసభ పద్నాలుగవ సమావేశం ఆగస్టు 16 వ తేదీనాడు అంతర్జాతీయ వ్యవహారాలను ఆగస్టు 21 నాడు తృతీయప్రణాళికను చర్చిస్తుంది.

ఆగస్టు 14 వ తేదీనాడు ప్రారంభం కానున్న రాజ్యసభ ఆగస్టు 23 నాడు అంతర్జాతీయ వ్యవహారాలను ఆగస్టు 28 నాడు తృతీయ ప్రణాళికను చర్చిస్తుంది

ప్రణాళిక తుది ముసాయిదాను సమావేశం తొలిరోజున లోకసభకు సమర్పిస్తున్నారు. దేశంలో వరదల వల్ల సంభవించిన నష్టంపై నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీం ఒక ప్రకటన చేస్తారు

సమావేశం మొదటివారంలో ప్రధాని నెహ్రూ మూడు బిల్లులను ప్రతిపాదిస్తారు

పాకిస్తాన్‌కు అమెరికా అయుధ సహాయం కాశ్మీర్‌లో పాకిస్తానీ ఏజెంట్ల కార్యకలాపాలు మొదలగు అంశాలను సభ్యులు సభలో ప్రస్తావించటం సంభవం.

విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ చైనా పర్యటన ప్రస్తావన కూడా రావచ్చు.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక సమస్యపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయటం సంభవం.

క. నే. సర్పంచ్‌రామసింగ్ కుటుంబానికి సహాయం

చండిఘర్, ఆగస్టు 5

జూలై 21 న అమృతసర్ జిల్లాలోని సంగతపురాలో హత్యం చేయబడిన సర్పంచ్ రామసింగ్ కుటుంబానికి ప్రభుత్వం రు.5వేల మొత్తాన్ని సహాయం చేయడానికి నిశ్చయించింది.

పొలాలగాలాలవల్లగాని లేక తమ విధులను నిర్వర్తించడంవల్ల ఏర్పడిన చిక్కులవల్లకాని మరణించిన సంచీలకు సర్పంచీల కుటుంబాలకు సహాయం చేయాలని ప్రభుత్వం నిశ్చయించిన విధానాన్ననుసరించి ఈ సహాయం చేయడానికి నిర్ణయించారు.

బీహారులో కలరా

1894 మంది మరణం

పాట్నా, ఆగస్టు 5

బీహారులో యీ ఏడాది 1894 మంది కలరా వల్ల మరణించారని అధికార వార్తలు తెలుపుతున్నాయి.5800 మందికి కలరా సోకింది.

ప్రత్యేక రాష్ట్రంకోసం నాగవారి ఉద్యమం

అక్టోబరులో ప్రారంభస్తారట

నెల్లూరు, ఆగస్టు 5

ప్రత్యేక నాగరాష్ట్రం ఏర్పాటుకు అక్టోబరు 24 నుంచి ఈప్రాంతంలోని అన్ని జిల్లాలలోనూ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించాలని అఖిలపక్ష నాగా నాయకులు తమ భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ విషయంపై గత మూడు రోజులనుంచీ సమావేశమై చర్చలు జరుపుతున్న సంగతి పాఠకులకు విదితమే

ఈ ఉద్యమంలో నిరసన ప్రదర్శనలూ ఊరేగింపులూ హర్తాళ్ కూడా జరుపుతారు. అక్టోబరు 24ను కార్మికుల దినంగా పరిగణిస్తారనీ. అరోజునే ప్రజలకు పతాకాలను విక్రయించి ఈ ఉద్యమానికి నిధిని సమకూరుస్తారనీ తెలుస్తున్నది.

మిజో కొండలలోని అయిజల్ వద్ద సెప్టెంబరు 14 15 తేదీలలో అరవ అఖిలపక్ష సమావేశం జరిపి సహాయ నిరాకరణోద్యమంపై పూర్తిగా చర్చించాలని ఈ సమావేశంలో నిశ్చయించారు

రాబోవు ఎన్నికలలో పాలొన రాదనే సూచనను సెప్టెంబరులో జరిగే సమావేశంలో చర్చించి ఈ విషయంలో ఒకనిర్ణయానికి వస్తారట. ఈలోగా మారుమూలలుకూడా పర్యటించి, తమకోర్కెను ప్రజలకు విశదపరచి, ఈ ఉద్యమాన్ని ప్రజలలో వ్యాపింపచేయాలని నిశ్చయించారు

అజయ ఘోష్ మాస్కో పర్యటన

ఢిల్లీలో ఊహాగానాలు

న్యూఢిల్లీ ఆగస్టు 5

భారతదేశ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ ప్రస్తుత రష్యా పర్యటనకు ఇక్కడి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. రష్యా రాజధాని నగరంలో చికిత్స పొందే నిమిత్తం అని శ్రీ ఘోష్ గత వారంలో ఇక్కడినుంచి బయలుదేరి మాస్కో వెళ్ళారు.

భారతదేశంలోవున్న పరిస్థితులతగా యిదాల విషయంలో మొండిపట్టు వదలి సత్యమైన విధానాన్ని అవలంబించమని చైనా ప్రభుత్వానికి నచ్చచెప్పమని రష్యా కమ్యూనిస్టుపార్టీపై శ్రీ ఘోష్ వత్తిడి తేగలరని ఇక్కడి అనుకుంటున్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో కమ్యూనిస్టుల విజయావకాశాలు దెబ్బతినకుండా వుండాలంటే ఇది చాలా అత్యవసరం అని అయన రష్యన్ కమ్యూనిస్టులకు నచ్చాచెప్పడం కూడా సంభవమేనని అనుకుంటున్నారు.

ఈ దశలో పెకింగ్ ప్రభుత్వం కనుకకొంతసవరణవ్యవహరిస్తేఎన్నికలలో కమ్యూనిస్టులకు విజయావకాశాలు మెండుగానే ఏర్పడగలవు.

విధాన పరిషత్తుకు గవర్నర్ ధన్యవాదాలు

హైదరాబాద్ ఆగస్టు 5

ఉభయ సభల సమావేశంలో ప్రసంగించినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించినందుకు విధానపరిషత్తుకు ధన్యవాదాలు తెల్పుతూ గవర్నర్ లేఖ వ్రాసినట్లు నేడు పరిషత్తు సమావేశంలో అధ్యక్షుడు మాడపాటి హనుమంతరావు ప్రకటించారు.

భూముల అమ్మకం చెల్లుబడికి వచ్చే సమావేశంలో బిల్లు

—:(o):—

విధానసభలో ఉపముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

తెలంగాణా ప్రాంతంలో భూముల అమ్మకాన్ని చెలుబడి చేయటానికి ఉద్దేశించిన బిల్లు వచ్చే సమావేశంలో ప్రవేశపెటగలమని ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి విధానసభలో నేడు హామీఇచ్చారు

శ్రీ ఎస్ పెదన్న (సి.డి ఎల్.ఎఫ్) అనే సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ రంగారెడ్డి పై హామీనిచ్చారు. శ్రీ పెద్దన్న తన తీర్మానంలో అమ్మకాలను చెల్లుబడి చేయకపోవటంవల్ల తెలంగాణాలో పెక్కుమంది కౌలుదార్లు, సన్నకారు రైతులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆందోళన వ్యక్తపరచారు.

కౌలుదార్లకు, సన్నకారు రైతులకు రక్షణ కల్పించే విషయంలో సభ్యులకన్న ప్రభుత్వమే ఎక్కువ ఆందోళన కలిగిఉన్నదని శ్రీ రంగారెడి అన్నారు. రేపు జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై జర్చ జరగగలదని వచ్చే సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టగలమని ఆయన అన్నారు.

రాష్ట్రపతి అనుమతి లభించిన వెంటనే విధానసభను సమావేశపరచి బిల్లు ప్రవేశపెట్టగలమని ఆయన అన్నారు.

మంత్రి హామీని పురస్కరించుకొని సభ్యుడు తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నాడు.

శ్రీయుతులు ఎస్. కె. వి. ప్రసాద్ బి. నరసింహారెడి. డి. నరసయ్య శ్రీమతి అరట్ల కమలాదేవి (వీరంతా సి.డి ఎల్ ఎఫ్.) శ్రీ ఎస్ వెంకయ్య (స్వతంత్రపార్టీ) తీర్మానాన్ని బలపర్చుతూ ప్రసంగించారు.

ఎసేటుభూముల సవరణ బిలుతోసివేత

హైదరాబాద్ ఆగస్టు 5

మద్రాసు ఎస్టేట్ భూముల (ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లునుప్రతిపాదించడానికి శ్రీ బి శంకరయ్య (సి డి ఎల్. ఎఫ్) అనే సభ్యునికి విధానసభ నేడు అనుమతి నిరాకరించినది.

ఈ బిల్లును వ్యతిరేకిస్తు ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడి రాష్ట్రంలో కౌలుదార్ల రక్షణకు సమగ్రశాసనాన్ని తీసుకొనవలాలని ప్రభుత్వం యోచిస్తున్నది గనుక శ్రీ శంకరయ్య అనధికార బిల్లును సభ పరిశీలించ వలసిన అవసరం లేదని అన్నారు

మరో అనధికారబిల్లుపై సభ పరిశీలన

శ్రీ జి. నాగేశ్వరరావు (సి. డి ఎల్ ఎఫ్.) ప్రతిపాదించ దలచిన మరోబిలును సభ చర్చకు స్వీకరించినది అది ఈనాంభూములు యజమానులకు పట్టాలిస్తానికి సంబంధించినది ఈ బిల్లుపై సభ ఆగస్టు 7 వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు పరిశీలన జరుపుతుంది

నిజామాబాద్‌లో అక్వాయ్ వసూళ్లు

నిజామాబాద్, ఆగస్టు 5

అక్వాయ్‌పన్ను వసూళ్లను నిలిపివేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటికి నిజామాబాద్ మునిసిపాలిటీవారు అక్రమంగా అక్వాయ్‌పన్ను వసూలుచేస్తున్నారని నిజామాబాద్ పట్టణకాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు శ్రీ రమేష్‌చందర్ ఒక పత్రికాప్రకటనలో అన్నారు. మునిసిపాలిటీలోని మొత్తం 34 మంది సభ్యులలోనుంచి సుమారు 15 మంది అక్వాయ్ రద్దు చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచారని తెలుస్తున్నది తెలంగాణాలో ఏ ఇతర మునిసిపాలిటీ కూడా అక్వాయ్ పన్ను వసూలు చేయటం లేదు గనుక నిజామాబాద్‌లోకూడా వసూళ్ళు నిలిపివేయాలని స్థానిక వర్తకులు ఇటీవల విజ్ఞాపనపత్రం సమర్పించుకొన్నారు. (మా.వి)

ఇండియన్ ఒపినియన్ మూసివేత

డర్బన్ ఆగస్టు 4

58 సంవత్సరాల క్రితం మహాత్మా గాంధి ప్రారంభించిన వార పత్రిక ఇండియన్ ఒపినియన్ ప్రచురణ నేటితో ఆగిపోయినది.

నేటాల్ ఉత్తర కోస్తాలోని పోనిక్స్ నుంచి ప్రచురింప బడుతూ ఉన్న ఈ పత్రికను గాంధీజీ కోడలు శ్రీమతి సుశీలా గాంధి నిర్వహిస్తూ ఉండేవారు.

రాజకోట్, ఆగస్టు 5

ఇక్కడికి 125 మైళ్ళ దూరంలో భావనగర్ కోస్తాలోని ఘోమారేవుపద 150 వేల వ్యయంతో నిర్మించిన ఒక దీపస్తంభానికి నిన్న ప్రారంభోత్సవం జరిగినది.

విదిషాలో కర్ఫ్యూ పొడిగింపు

77 మంది అరెస్టు

భోపాల్ ఆగస్టు 5

విదిషాలో నిన్న జిల్లా మేజిస్ట్రేట్ విధించిన రాత్రి కర్ఫ్యూ నేడు కూడా అమలులో ఉంటుంది.

పట్టణంలో పరిస్థితి నేడు ప్రశాంతంగానే ఉన్నది

నిన్నటి సంఘటనల తర్వాత ఇంతవరకు పోలీసులు 77 మందిని అరెస్టు చేశారు.

రష్యాలేఖపై పశ్చిమ విదేశాంగమంత్రుల చర్చలు

పారిస్, ఆగస్టు 5

బెర్లిన్‌సమస్యపై వాలుగు పశ్చిమ రాజ్యాల విదేశాంగమంత్రులు నేడిక్కడ తీవ్రచర్చలు ప్రారంభించారు

నాలుగు రోజులపాటుసాగే ఈచర్చ ఫలితంగా మరోశిఖరాగ్ర సమావేశానికి ఏర్పాట్లు జరపడమో లేదా రష్యాతో అమీతుమీకి సిద్ధంకావటమో ఏదోఒకటి జరగవచ్చు.

రాయల్ వైమానికదళ విమానానికి ప్రమాదం

కలకత్తా ఆగస్టు 5

బ్రిటిష్ రాయల్ వైమానిక దళానికి చెందిన జావెలిన్ విమానం కలకత్తాకు ఆగ్నేయంలో 90 మైళ్ళ దూరాన తూర్పు పాకిస్తాన్ భూభాగంలో కూలిపోయినది. ఈ విమానం కలకత్తా నుంచి రంగూన్ వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించినది

తిరుపతిలో పి. సి. సి. కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 5

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఆగస్టు 14 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు తిరుపతిలో జరుగుతుంది కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సమావేశంలో పాల్గొంటారు ఈ సమావేశం వచ్చే ఎన్నికలలో యువజన కాంగ్రెస్ పాత్రను పరిశీలిస్తుంది.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్ ఆగస్టు 5

సాలార్‌జంగ్ మ్యూజియంబోర్డు రెండవ సమావేశానికి గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షత వహించారు.

రాజభవన్‌లో జరిగిన నారీసుధార్ సమితి కార్యవరసమావేశానికి శ్రీమతి లలితాసచార్ అధ్యక్షత వహించారు.

వారణాసి ఆగస్టు 5

84 రోజులుగా వారణాసిలో పాకీపనివారు కొనసాగిస్తున్న సమ్మె నేడు విరమింపబడినది.

కొత్తరెగ్యులేటరు ప్రారంభోత్సవం

కర్నూలు ఆగస్టు 5

కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ జి నారాయణశెట్టి మొన్న శనివారం కడుప కర్నూలు కాలువపైనున్న పొన్నాపురం గ్రామమువద్ద కొత్తరెగ్యులేటరు ద్వారా నీరు వదిలారు యీ రెగ్యులేటరుకు సుమారు ఒక లక్షరూపాయలు ఖర్చు అయింది. యింతకు క్రితం 3000 ఎకరాలు సాగుబడి చేయుచున్న రెగ్యులేటరు యిప్పుడు 15 000 ఎకరాలకు ఉపయోగపడగలదు. సమావేశమునకు శ్రీ అత్మకూరు నాగభూషణం అధ్యక్షత వహించారు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ రామమూర్తి వందన సమర్పణ చేశారు.

రూర్కేలా ఉక్కు కర్మాగారం

రూర్కేలా ఆగస్టు 5

మరమ్మతులనంతరం రూర్కేలా ఉక్కు కర్మాగారంలోని బ్లూమింగ్ సాబింగ్ మిలులు తిరిగి పని ప్రారంభించాయని కర్మాగార ప్రజాబాధ్యతగారి నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలియపర్చారు.

క్రీడాభూమి

అంతరాష్ట్ర టెన్నిస్ పురుషుల సింగిల్స్

క్రిష్ణన్ ఫైనల్స్ చేరికి

అహ్మదాబాద్ ఆగస్టు 5

పశ్చిమ భారతీయ టెన్నిస్ అసోసియేషన్ నేడిక్కడ జరిగిన అంతర్రాష్ట్రీయ టెన్నిస్ పురుషుల సింగిల్స్ పోటీలలో కెడి క్రిష్ణన్ ఫైనల్స్‌కు చేరుకొన్నాడు.

శ్రీ కృష్ణన్ సెమీఫైనల్ లో చెందిన ఇరోవిమ్ టిలను సెమిఫైనల్స్‌లో 6-1 6-4 తో ఓడించాడు.

ఫైనల్స్‌లో అమెరికా చెందిన చార్లీ హాలిబ్ కృష్ణన్‌ను ఎదుర్కొంటాడు

పోలీసుల పోటీలు

సిమ్లా ఆగస్టు 5

ఉత్తర మండలపు 12 వ అఖిల భారత పోలీసు అటల పోటీలు బొమాదల ప్రదేశ్‌లోని చాంబాలో డిసెంబరు మాసంలో జరుగుతాయని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ పోటీలో హాకీ వాలీబాల్, ఫుట్‌బాల్ కుస్తీ ఇతర ఆటలు ఉంటాయి

వరదబాధితులకు గృహనిర్మాణ ఋణం

మహారాష్ట్రప ఋత్వించే

రు. 25 వేల మంజూరు

పూనా ఆగస్టు 5

పూనాలోని పశ్చిమ రాష్ట్ర గృహ నిర్మాణ సంఘాలకు మహారాష్ట్ర గృహ నిర్మాణ సహాయ సంస్థ రు. 25 వేల ఋణాన్ని మంజూరు చేసింది.

ముఖ్యంగా ఈ ఋణాలను వరద బాధితుల సంఘాలకు ఇస్తారు.

ఉపరాష్ట్రపతి మద్రాసు ప్రయాణం

విజయవాడ ఆగస్టు 5

ఇవాళ ఉదయం ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రత్యేక విమానంలో మద్రాసు వెళ్ళారు.

గన్నవరంనుంచి యీ విమానం నేటి ఉదయం గం 9.45 లకు బయలుదేరి వెళ్ళింది.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు, సభాపతి శ్రీ కాళీశ్వరరావు మున్నగువారు ఉపరాష్ట్రపతికి వీడ్కోలు ఇచ్చారు.

మొరార్జీదేశాయ్ హంగరీ ప్రయాణం

న్యూఢిల్లీ ఆగస్టు 5

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ హంగరీ ఋత్వఆహ్వానంపైశోభాలు హంగరీలో వ్యాపిస్తాయి వియన్నాలో జరిగే అంతరాతీయ ద్రవ్య నిధి సమావేశానంతరం వీరు హంగరీలో పర్యటిస్తారు.

ప్రతాపగఢ్‌లో ఛత్రపతి విగ్రహం

ఉద్యానవన నిర్మాణానికి కృషి

నాగపూర్, ఆగస్టు 5

ప్రతాపగఢ్ దుర్గంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం చుటూ అందమైన ఉద్యానవనాన్ని నిర్మించే కార్యక్రమాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం మూడవ పంచవర్షప్రణాళికలో చేర్చిందని తెలుస్తున్నది.

ప్రతాపగఢ్‌కిరిఒక్క మహారాష్ట్రకే కాకుండా యావద్భారత దేశానికి పేరు దుతుంది

అణుశక్తి ఉత్పాదక యంత్రం

సంయుక్త పరిశీలన జరపడానికి భారత కెనడా నిర్ణయం

ఒటావా ఆగస్టు 5

అణుశక్తి ఉత్పాదక యంత్రాన్నొకదాన్ని భారత దేశంలో నెలకొల్పే విషయమై సంయుక్తంగా పరిశీలనలు జరుపడానికి కెనడా భారత దేశాలు అంగీకరించాయి ఈ పరిశీలనలకు 500 వేల డాలర్లు ఖర్చవుతుంది ఈ సంవత్సరాంతానికి పూర్తవుతాయి.

నిజామాబాద్ బహుళార్థ సాధకపాఠశాల విద్యార్థి సంఘం

నిజామాబాద్ ఆగస్టు 5

నిజామాబాద్ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా శ్రీ ఎం. శ్రీధరరావు కార్యదర్శిగా శ్రీ అజీజ్ అహమద్ ఎన్నికైనారు. (మా. వి.)

అల్వార్ ఆగస్టు 4

అండలు పరిగిపడి ఇద్దరు స్త్రీలతోసహా మొత్తం 4 గురు మృతిచెందారు మరొక 24 మందికి గాయాలు తగిలాయి

శాస్త్రీయాంశాలతో కళలకు సమస్థానం

—:(o):—

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగం

మచిలీపట్నం, ఆగస్టు 5

శాస్త్రీయ విషయాలతోపాటు సంగీత, సాహిత్య, కళా విభాగాలకు కూడా ప్రాముఖ్యం కలిగించాలని, కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇక్కడ పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవ సభలో అన్నారు.

శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు సదస్యులకు స్వాగతమిచ్చారు. శ్రీ గురజాడ రామశేషగిరి పద్య రత్నాలు చదివారు. శ్రీ పి.బాలాజీరావు ప్రసంగించారు.

శ్రీ చెరుకువాడ ప్రసంగం

ప్రజల కాంగ్రెస్ వాది శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు మాట్లాడుతూ "వర్తమాన విద్యా వ్యవస్థను అనుశీలిస్తుంటే ఇదేదో గుత్త వ్యాపారంలా కనిపిస్తున్నది ఈ విధానాన్ని మత్తుగా మార్చలేరు ప్రజలు మేలుకొని విద్యను వ్యాపార దశనుండి తప్పించుకోవడానికి అందోళన సాగించాలి ఇది అత్యవసరం అందోళనకు ఉపక్రమించక ఈ విధానాన్ని ఇలానే సాగిస్తే విపరీత పరిణామమే సిద్ధిస్తుంది

"ఇంగ్లీషు వారి హయాంలో ఉన్న విధానాలే మనవారూ కొనసాగించడం శోచనీయం ఉపాధ్యాయుల జీతాల విషయంలో ఎంతో న్యాయం చూపుతున్నారు ఇది త్వరలో తొలగాలి.

"ఈనాడు రాధాకృష్ణ కార్యక్రమం అంటా ఇంగ్లీషులో ఎందుకు నడిపించారో అర్థం కావడం లేదు

శ్రీ నేదునూరి కృష్ణమూర్తి సంగీత కచేరి జరిగింది. విద్యార్థులు ఇంటి దీపం మానవుడు నాటికలు ప్రదర్శించారు.

ఉదయం జరిగిన కవి సమ్మేళనంలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కాటూరి వెంకటేశ్వరరావు గడియారం శేషశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి జంధ్యాల పాపయ్య శాస్త్రి, శ్రీమాన్ వరదాచార్యులు పాల్గొన్నారు అస్థానకవి శ్రీమాన్ కృష్ణాచార్యులు సభాపతిత్వం వహించారు.

జాతీయ కళాశాల స్వర్ణోత్సవ సంవత్సరం కవి సమ్మేళనం జరిపారు.

అమ్మకమునకు

1. రెండు కాస్టరాయిల్ బాయిలింగ్ కొత్తదాంకు 4'×7' స్టాండు మరియు కాయిల్‌తోసహా 2. మూడు ముఖముల కిర్లోస్కర్ 20 హెచ్ పి 25 హెచ్ పి. 2 మిపన్లు ఎలక్ట్రిక్ మోటారు బాగా పనిచేయు స్థితిలో నున్నది, 3. ఒక గృహ సంబంధమైన ఎలక్ట్రిక్ నీటి పంపు, 3/4 హెచ్. పి ఒక ముఖముగల ఎలక్ట్రిక్ మోటారుతో సహా ఇతర వివరములకు: ఎస్. కేవరి హనుమాన్ ఇంజనీరింగ్ వర్క్స్ ముషీరాబాద్ హైదరాబాద్. ఫోన్: 34209

ఆర్ 2077

శుక్రవారం 11-8-61న 2-30కు మ్యాటినీతో విడుదల

బాట్యకళారాధనకు తన జీవితాన్ని వినియోగించి తన హృదయాన్నర్పించిన వారికై ప్రార్థత్యాగం చేసిన శ్రీ హృదయాన్ని కనులారా చూడండి

నవకళా మందిర్ సమర్పించు

★ శ్రీ హృదయం ★

(తెలుగు)

పద్మిని జెమినీగణేశన్ తంగవేలు కె నటరాజన్, టి ఆర్ రామచంద్రరావు.

నిర్మాత టి రాజగోపాల్‌రెడ్డి — కథ దర్శకత్వం శ్రీ ధర్

కమల్ హైదరాబాద్ ★ రాజేశ్వర్ సికింద్రాబాద్

— శ్రీ ఫిల్మ్స్ రిలీజ్ —

శుక్రవారం ఆగస్టు 11 తేదీన విడుదల!

ఎ. వి. ఎమ్. వారి

★ ఛాయ ★



అశోకన్ సలీల్‌దత్ నిరూపరాయ్ నజీర్ హుస్సేన్ మోహన్‌ధోటి, అనిల్ బిశ్వాస్ లలితాపవార్, అశీల్ సేన్.

పాటలు రాజశ్రీ — సంగీతం సలీల్‌చౌధరీ — దర్శకత్వం హృషికేశ్ ముఖర్జీ

ప్రభాత్ హైదరాబాద్ ★ ప్యారడైజ్ (ఎయిర్‌కండిషన్) సికింద్రాబాద్

ఉన్నతి తరగతి టిక్కెట్లు అడ్వాన్సుబుకింగు పగలు 10-00 — 1-00 గంటల మధ్య. తరగతి మామూలు అటల నమయాలలోను గలదు.



అనుపమ్ చిత్రవారి "ప్యార్‌కిబ్యాస్" చిత్రం విడుదల రోజున హైదరాబాద్ బసంత్ టాకీస్‌లో జరిగిన ప్రత్యేక ప్రదర్శనానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ అరికమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డితో కవితా పిక్చర్స్ (డిస్ట్రిబ్యూటర్స్) సంస్థ అధిపతి శ్రీ రెడ్డిని, శ్రీ మేమర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్‌ను నిర్మాత శ్రీ ఎన్. సి. సిప్పిని. బసంత్‌టాకీస్ యజమాని శ్రీ జయనారాయణ్ చిత్రాను చూడవచ్చు.

హైదరాబాద్‌లో యంత్ర పరికరాల కర్మాగారం

—:(o):—

వర్తమానసంవత్సరంలో నెలకొల్పనున్నట్లు ప్రణాళికా మంత్రి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 5

వర్తమాన సంవత్సరంలో, ఆంధ్రరాజధాని నగరమందు యంత్ర పరికరాల కర్మాగారమును నెలకొల్పనున్నట్లు విధాన సభలో ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడించారు.

ఈ కర్మాగారంలో రేడియో రిసీవరు పనిముట్లు మోటారు విడిభాగాలు తయారు చేయబడతాయని శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు జవాబుగా మంత్రిగారు తెల్పారు

ఈ కర్మాగార నిర్మాణ వ్యయం రు 8 85 000 ఉంటుందని వారు తెల్పారు.

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి కేంద్ర పింఛను నిబంధనలు

—:(o):—

ఉత్తరువులు తయారౌతున్నట్లు విధానసభలో ఆర్థిక మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5

రాష్ట్ర సిబ్బందికి కేంద్ర ప్రభుత్వ పింఛను నిబంధనలు వరింపజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిదని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విధానసభలో వెల్లడించారు.

శ్రీ స్వర వేమయ్య అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ పై నిర్ణయానికి అనుగుణంగా ఉత్తరువులు తయారౌతున్నాయని తెల్పారు

1958 నవంబర్ 1 తేదీకి ముందు మూడు సంవత్సరాలుగా పదిహేనేళ్ల లోపు టైపిస్టు ఉద్యోగంలో ఉంటున్నవారికి నెలకు రు. 5 లు అదనపు వేతనం లభిస్తుందన్నారు. వారికి నెలకు 121 లు లభిస్తుందనీ ధరిమిలా నియమితులైన టైపిస్టులకు నెలకు రు. 116 లు వేతనం లభిస్తుందనీ వారు తెల్పారు.

వరద ప్రభావితులకు లోనయ్యే గ్రామాలు

సర్వేచేయటానికి మైసూరు ప్రభుత్వ నిర్ణయం

బెలాం ఆగస్టు 5

ఏటేటా వరదల ప్రమాదానికి గురి అవుతున్న గ్రామాలను సర్వేచేయటానికి మైసూరు ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ బి డి జెట్టి ఇక్కడ అన్నారు. ఈ గ్రామాలలోని ప్రజలకందరికి సురక్షిత ప్రాంతాలలో వసతిఏర్పాటు చేసేందుకు యీ పరిశీలన జరుపుతారు

బొగ్గు రవాణాలో క్రొత్తపద్ధతి

బొంబాయి, ఆగస్టు 5

బొగ్గు రవాణా త్వరితంగా జరిగేందుకు సెప్టెంబరు నుంచి ప్రవేశపెట్టనున్న క్రొత్త పద్ధతులవల్ల మహారాష్ట్రలో 14 శాతం బొగ్గు నష్టమయి ఎక్కువ కాగలదని బొగ్గు కంట్రోలరు శ్రీ ఎ. జమన్ ఇక్కడ అన్నారు.

ఈ క్రొత్త విధానం క్రింద మహారాష్ట్రకు నెలకు 307 వేగన బొగ్గు సరఫరా అవుతుంది. ప్రస్తుతం 270 వేగన్లు బొగ్గుమాత్రమే సరఫరా అవుతున్నది. గుజరాతుకు కూడా ఇదే విధంగా పెరుగుతుంది.

పాఠమిక విద్యావ్యాప్తికి సంఘం

మెదక్ ఆగస్టు 4

కొల్చారంలో నిర్బంధ ప్రాథమిక విద్యావ్యాప్తికి ఈ క్రిందివారితో ఒక సంఘం ఏర్పడింది

అధ్యక్షులు శ్రీ టి రాంలింగంగుప్త ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. విశ్వనాథంగుప్త కార్యదర్శి శ్రీ యం. యల్. కాంతం.

ఉద్యోగాలకోసం సిఫారసులు

—:(o):—

శాసనసభ్యులు, రాజకీయ పక్షాలు ఇలాంటివి చేయకూడదని శ్రీ సి. బి. గుప్తా సలహా

లక్నో, ఆగస్టు 5

ఉద్యోగాలకోసం శాసన సభ్యులుకాని, రాజకీయ పక్షాలుకాని సిఫారసులు చేయకూడదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా పబ్లిక్ సర్వీసు కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అన్నారు.

ఈ కమిషన్ సభ్యులను అనేకులు ఉద్యోగాలకోసం సిఫారసు చేసేందుకు ఆశ్రయించినట్లు వీరి నివేదికలో తెలిపారు.

ఉద్యోగాలకోసం సిఫారసు చేయటం అనేది మన సాంఘిక జీవితంలో పెద దురలవాటు అని శ్రీ గుప్తా అన్నారు.

ఈ కమిషన్ విధ్లా సిఫారసు చేయడంపరకే. సరియైన పరిపాలనను నిర్వహించ వలసింది ప్రభుత్వం అయినా యీ కమిషన్ సిఫారసులపట్ల ప్రభుత్వానికి విశేష గౌరవం ఉన్నది అని కూడా వారన్నారు.

పాటియాలాలో నిషేధాజ్ఞలు

పాటియాలా, ఆగస్టు 4

అకాలినాయకుడు మాస్టర్ తారా సింగ్ నిరశనదీక్షకారణంగా శాంతికి భంగం కలిగే ప్రమాదం ఉన్నందున నగరంలో రెండుసెలలపాటు సభలు, సమావేశాలు, ఊరేగింపులు నినాదాలు చేయటం. ఉపన్యాసాలు చేయటము, కరపత్రాలు ప్రచురించటం మొదలగువాటిని నిషేధిస్తూ జిల్లా మేజిస్ట్రేట్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

Printed by K. R Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal. L.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P Nageshwara Rao.

15 మంది సజీవ సమాధి

పితోర్‌గర్ జిల్లాలో వర్షాల ఫలితం

అల్మోరా, ఆగస్టు 5

పితోర్‌గర్ సరిహద్దు జిల్లాలోని పున్గ్లిన్, డిడిహాట్, ఆస్కోటే పట్టేలలో గత వారంలో కురిసిన భారీ వర్షాలవల్ల భూమి అండలు విరిగి 15 మంది గ్రామస్థులు సజీవంగా సమాధి అయినట్లు ఇక్కడికి చేరిన తాజావార్తవల్ల తెలుస్తున్నది. ఇంతకు పూర్వం వచ్చిన వార్తలవల్ల 4 గురు మరణించినట్లు, 2 డజన్లమంది గాయపడ్డట్లు తెలిసింది.

తిలక్ వర్ధంతి

స్వతంత్ర పార్టీ అధ్యక్షుల సభ

ఏలూరు ఆగస్టు 5

పశ్చిమగోదావరి జిల్లా స్వతంత్ర పార్టీ కార్యాలయంలో స్వతంత్రపార్టీ ద్వితీయ వార్షికోత్సవ తిలక్ వర్ధంతి సభ శ్రీ మానం వెంకట్రామయ్య అధ్యక్షతను జరిగింది. ప్రముఖ దేశభక్తులు, స్వతంత్రపార్టీ ప్రముఖులు శ్రీ మేకల రంగయ్య స్వతంత్రపార్టీ కార్యాలయంపై పార్టీ జండా ప్రతిష్ఠాపన చేశారు.

సభాధ్యక్షులు శ్రీ మానం వెంకట్రామయ్య, జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి బాపయ్య ఉపాధ్యక్షులు శ్రీ బి. అచ్యుతరాజు, శ్రీ వర్తెత్తి శేషయ్య స్వతంత్రపార్టీని నాపించడానికి కలకారణాలను తిలక్ మహాశయుని జీవిత విశేషాలను గురించి ఉపన్యసించారు.

(స్వ. వి.)

డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

(1వ పేజీ తరువాయి)

శీలించమని శ్రీ రాజు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంవల్ల ఏర్పడిన యీ కళాశాలకు ప్రభుత్వ ప్రోత్సాహం సహకారం లభించాలన్నారు.

ఈ వైద్య కళాశాలను నాలుగేండ్ల క్రితం వైద్య విద్యాసంఘం ప్రారంభించింది ఈ కళాశాలకు మూడు దశల కార్యక్రమ పథకాన్ని రూపొందించారు.

ఇవాళ్ళ శంకుస్థాపనతో రెండవ దశకు ప్రారంభోత్సవం జరిగింది. 3 వ దశలో హాస్టళ్లు, క్రీడా స్థలం మొదలైనవి ఏర్పాటు చేస్తాము.

ఈ కళాశాల భవనాలకు 20 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనికి కావలసిన పరికరాలకు రు. 10 లక్షలు ఖర్చవుతుంది. ప్రజల విరాళా ద్వారా రు. 16 లక్షలు లభించాయి.

పారిస్‌లోని యునెస్కో సచివాలయ భవనం పద్ధతిలో యీ కళాశాల భవనాలను నిర్మించనున్నట్లు డైరక్టరు డాక్టర్ యం. వి. కృష్ణారావు కళాశాల నివేదికలో పేర్కొన్నారు. ప్రస్తుతం మూడుచోట్ల చెదురుగా ఉన్న శాఖలన్నీ ఒకచోట ఉంటాయనీ. 150 మంది విద్యార్థులకు యీ కళాశాలలో ఏటా ప్రవేశం ఉంటుందనీ కూడా అన్నారు.

హెంగులువారుతున్న గోదావరి

—:(o):—

ధవళేశ్వరం ఆనకట్టపై 9 అడుగులు నీరు

రాజమండ్రి, ఆగస్టు 5

ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరి నీటిమట్టం 9అడుగులకుపెరిగింది గోదావరివరదప్రారంభమైనట్లుఅధికారులు ప్రకటించారు. తీరప్రాంతాలలోని అధికారులు అప్రమత్తులై ఉండవలసిందిగా ఉత్తరువులు జారీ అయాయి.

రాజమహేంద్రవరం రైల్వే వంతెనవద్ద నీటిమట్టం 55 అడుగులున్నది.

For Homely Comfort & Courteous Service STAY AT NEW Paradise PHONE 5070 BOARDING & LODGING BRAHMINS COFFEE & MEALS SABIR BLDG. MOZZAMJAHI MARKET HYDERABAD

లలిత కళాసమితి

(పీల్‌ఖానా హైదరాబాద్)

ప్రారంభోత్సవ సందర్భంగా నేడే సాయంత్రం 6-30 గంటలకు రామకోటి, హైదరాబాద్‌లోని సరోజినీదేవి హాలులో

చలనచిత్ర నేపథ్యగాయకులు, సంగీత దర్శకులు

శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు

బృందంవారి పాటకచేరి జరుగుతుంది.

ప్రవేశరుసుములు: రు. 5-00, 3-00

హాలువద్ద టిక్కెట్లు ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 7 గంటలవరకు అమ్మబడును.

దిగువచోట్లకూడా టిక్కెట్లు దొరుకగలవు:

(1) కబళవాయి సత్యనారాయణ సన్స్ జ్యూయలర్స్ సుల్తాన్‌బజార్
(2) కె పి ఎమ్. స్టోర్స్ చిక్కడపల్లి హైదరాబాద్
(3) న్యూ తాజ్‌మహల్ హోటల్ సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.
(4) బృందావన్ హోటల్, స్టేషన్‌రోడ్, హైదరాబాద్.
(5) సినో మైసూర్ కేఫ్, స్టేషన్‌రోడ్, హైదరాబాద్.
(6) పయొనీర్ ట్రేడర్స్, సుఖనివాస్ ఎదుట, కింగ్స్‌వే సికిందరాబాద్
(7) అంబాభవన్, మహంకాళివీధి, సికిందరాబాద్.
(8) ఆనందభవన్, కింగ్స్‌వే, సికిందరాబాద్.

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్: (4255)

శనివారం 4-8-1961

100 కిలో గ్రాముల తూకంలో

సన్నబియ్యం	67-00	78.00
ముతక బి.	57.00	58.00
అక్కుళ్ళు	57.50	61-50
19 నెంబరు బి.	58.00	62.00
గొటా బి.	—	—
24 నెం బి.	65.00	67.00
యస్.కె.కె బి.	63.00	65.00
కుసుమ బి.	60.00	61.00
డి బి.	62.00	63.00
కె 12 బి.	61.00	62.00
తెల్ల జొన్నలు	38.00	41.00
చపో జొన్నలు	34 50	37.50
పచ్చ జొ.	33 00	34 50
పసుపు	117.00	121 00
కందులు	42.00	46 00
ఎర్ర కందులు	57.00	59 00
పెసలు	50.00	55 00
మినుములు	55 00	60 50
లంకలు	32.50	—
పెసగలు	44.00	48 50
ఉలవలు	34.50	35.50
బెల్లం	22.00	38.00
మిర్చి	83 00	140.00
చింతపండు	50 00	94 00
ఉలిగడ్డ	25 50	28 50
గోధుమ	53.00	62 00
మక్క గోధుమ	60 00	63.00
కుసుమలు	49 00	53 00
నువ్వులు	135.00	165.00
ఇలాచిపప్పులకు	82 50	—
„ పెదది	118 00	121 00
అముదాలు	64 00	67 50
పత్తిగింజలు	33.00	36 50
నూనె 10 కి.గ్రా	22.00	—
పెద కందిపప్పు	59.00	61.00
చిన్నకందిపప్పు	54 00	55.00
మినప పప్పు	74.00	76.00
పెసరపప్పు	72.00	74 00
పెసగ పప్పు	48.00	54.00
శిరిశెనగపప్పు	52.00	53.00
లంకపప్పు	41.00	43.00
ధనియాలు	75 00	80.00
ఇలాచికాయ	—	—

దిబ్బడి భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు

సికింబర్ బజార్

(ఫోన్: 5260)

తేజాపు బంగారం	141-00
కిసాన్ మార్కు బిళ్ళ	141 25
వెండి వంద తులాలకు	232-50
„ తు 1 కి	2-36
నవరసు	93.50

బొంబాయి మార్కెటు

బొంబాయి ఆగస్టు 5

బులియన్:		
వెండి రేటు		200.15
వాయిదా		203.15
బంగారం రేటు		120-10
వాయిదా		120.10
సవరన్		94.00
(ప్రతి రేటు (క్వింటల్‌ధర)		
బెంగాల్ దేశీ రు.	229-00	263.00
ధోలేరా	213-00	219.00
జరిల్లా	229-00	256.90
విజయాబోవ్	259-00	293-00
విదేశీ		
కార్నాక్	1625.00	2050-00
సూడాన్	1350-00	1900-00
నూనెగింజలు (వాయిదా)		
అముదాలు (పె)		168.62
(మా)		169.75
అవిశె (పె)		38 81
(ప్రతి గింజలు (పె)		95-25
నూనె గింజలు (రేటు)		
వేరుపెనగ పెదవి		49 75
„ (నిజాం)		51-75
కోరమాండల్		52-75
అవిశె (పెదవి)		38-25
(చిన్నవి)		36-50
అముదాలు (మద్రాసు)		34.00
(పెదవి)		33 00
వేరుశనగ నూనె.. (రేటు)		21-60
అవిపెనూనె (రేటు)		17-50
అముదం మొదటి పటు		15.80
రెండవ రకం		15.15
కొబ్బరి నూనె		24.50
కర్పూరం (రేటు)		21.50
లవంగాలు („)		380.00
మిరియాలు („)		222.00
పొదరసం („)		2650.00
రాగి (ఖుక్కు)		220.50
సీసం		75.00
తుత్తునాగం		160.00
తగరం		169-00
150 డి ఇటలీ		18-78
120 డి „		18-78
150 డి జపాను		19-84
120 డి జపాన్		20-66

మీరు నమ్మకంగా కొనదగిన గుడ్‌ఇయర్ వారి మోటారు సామానులు



GOODYEAR

రబ్బరు పరిశ్రమలో ఒక గొప్పపేరు



గోల్డెన్ ఈగల్ లాజర్ బీర్

డయర్ మీకిన్ బ్రెవెరీస్ లిమిటెడ్

వ్యవసాపన: 1855

సోలాన్ బ్రెవెరీ * లక్నో డిసలరీ * కసౌలి డిసలరీ

మోహన్ నగర్ బ్రెవెరీ * ఎల్లయిడ్ ఇండస్ట్రీస్ (యు. పి.)